
# నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 07-1-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:357 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత

హిమాలయ దేశం నేపాల్‌లో మతపరమైన ఘర్షణలు చెలరేగాయి. ధనుశా జిల్లాలో ఒక ప్రార్థనా స్థలంపై కొందరు దాడికి పాల్పడి, ధ్వంసం చేశారు. దీనిని సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆందోళనలు చెలరేగాయి. రాహౌల్, పర్సా ప్రాంతాల్లో ఆందోళకారులు నిరసనలకు దిగారు.





## కాశీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

- గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి ప్రయాణిస్తున్న రైలుకు బాంబు బెదిరింపు
- ఃమౌః స్టేషన్‌లో రైలును నిలిపి తనిఖీలు నిర్వహించిన అధికారులు
- ఎలాంటి అనుమానిత వస్తువులు లభ్యం కాలేదని వెల్లడి

న్యూఢీల్లీ,జనవరి6,(నిజం చెపుతాం)
కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు కాల్ రావడంతో కలకలం రేగింది. గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి వెళుతున్న కాశీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు రైలును ఃమౌః రైల్వే స్టేషన్‌లో నిలిపి తనిఖీలు చేపట్టారు. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

amazon

## కొత్త సేవలు ప్రారంభించిన అమెజాన్ పే

- అమెజాన్ పేలో అందుబాటులోకి ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలు
- 8 శాతం వరకు వార్షిక వడ్డీ పొందే అవకాశం
- కనీస పెట్టుబడి రూ.1000 మాత్రమే, పూర్తి డిజిటల్ ప్రక్రియ

న్యూఢీల్లీ,జనవరి6,(నిజం చెపుతాం)
ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన డిజిటల్ పేమెంట్స్ విభాగం అమెజాన్ పే, తన వినియోగదారుల కోసం ఓ కొత్త ఆర్థిక సేవను ప్రారంభించింది. ఇకపై అమెజాన్ పే యాప్ ద్వారానే ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ ఎఫ్‌డీలపై వార్షికంగా 8 శాతం వరకు వడ్డీని అందిస్తున్నట్లు ప్రకటించింది.



## వైసీపీ నేతలది నీతిమాలిన రాజకీయం

- భోగాపురం విమానాశ్రయంపై వైసీపీ దిక్కుమాలిన రాజకీయం చేస్తోందన్న కృష్ణప్రసాద్
- ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డగా చెప్పుకుంటోందని విమర్శ
- ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సరికాదని హితవు

జనవరి6,(నిజం చెపుతాం)
భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పై కూటమి ప్రభుత్వం - వైసీపీ మధ్య క్రెడిట్ పంచాయితీ తారాస్థాయికి చేరింది. రెండు రోజుల క్రితం మొదటి వాలిడేషన్ ఫ్లైట్ స్సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయిన తర్వాత ఈ రచ్చ మరింత ముదిరింది.ఈ నేపథ్యంలో మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వైసీపీపై ఘాటుగా విరుచుకుపడ్డారు.



## హెల్త్ పాలసీ విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలి

- హెల్త్ పాలసీపై అసెంబ్లీలో శ్రీధర్ బాబు
- హెల్త్ పాలసీపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం
- 50 ఏళ్లలో మహానగరంగా హైదరాబాద్
- నగరంలోని భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు
- ఇప్పటికే మేల్కొకపోతే హైదరాబాద్ పరిస్థితి అంతే
- సుప్రీంకోర్టు తీర్పు ప్రాతిపదికన హెల్త్ పాలసీ
- హెల్త్ పాలసీని సాదాసీదా భూ మార్పిడిగా చూస్తున్నారు
- హెల్త్ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు

హైదరాబాద్,జనవరి6,(నిజం చెపుతాం)
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. హిల్ట్ పాలసీపై అసెంబ్లీలో శ్రీధర్ బాబు(వీఱఅఱర్‌వతీ ాతీఱఅస్ట్రుతీ ధ్రుఎబ ) మాట్లాడుతూ.... పూర్వీకులు స్వచ్ఛమైన ప్రకృతిని వారసత్వంగా మనకు అందించారని తెలిపారు. రేపటి తరానికి స్వచ్ఛమైన ప్రకృతిని అందజేస్తున్నామా.. లేదా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. మనం వారసత్వంగా ఇచ్చిన సంపద వారి ప్రాణాలను కాపాడుతుందా? ప్రకృతి ఒకసారి నాశనమైతే తిరిగి తీసుకురాలేమని మంత్రి తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి అందించడం మన బాధ్యతన్నారు. రేపటి తరాల భవిష్యత్, నేల మనుగడ కోసం హిల్ట్ పాలసీ తీసుకొస్తున్నామని సూచించారు.హిల్ట్ పాలసీని సాదాసీదా భూ మార్పిడిగా చూస్తున్నారని పేర్కొన్నారు. హిల్ట్ పాలసీపై(ఎఱశ్రీ ాశీశ్రీఱఎఱ) సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. మాపై బురద చల్లాలని విమర్శలు చేసేవారు ఆత్మవిమర్శ చేసుకోవాలని తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాసప్రాంతంగా మారుతోందన్నారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారని చెప్పారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తామన్నారు.

## వెనెజువెలా సంక్షోభం..

- భారత్‌కు మేలు చేస్తుందంటున్న నిపుణులు
- ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సరఫరాలు మిగులు స్థాయిలో ఉన్నాయని వెల్లడి
- ఇతర దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి భారత్‌కు తక్కువ ధరకే చమురు




జనవరి6,(నిజం చెపుతాం)
అమెరికా, వెనెజువెలా మధ్య కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంపై తక్షణ ప్రభావం చూపబోవని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశ చమురు దిగుమతి వ్యయం పెరిగే అవకాశం లేదని మంగళవారం విడుదలైన ఒక నివేదిక స్పష్టం చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు సరఫరా అవసరానికి మించి ఉండటం, అంతర్జాతీయ ఉత్పత్తిలో వెనెజువెలా వాటా కేవలం 1 శాతం మాత్రమే కావడం ఇందుకు ప్రధాన కారణాలు.

## యూపీలో 2.8 కోట్ల ఓట్ల తొలగింపు


- 15.44 కోట్ల నుంచి ఎస్ఐఆర్ తర్వాత 12.56 కోట్లకు తగ్గిన ఓటర్లు
- శాశ్వత వలస, మరణాలు, ఒకటి కంటే ఎక్కువ చోట రిజిస్ట్రేషన్ల ఓటర్ల తొలగింత



జనవరి6,(నిజం చెపుతాం)
ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మొత్తం 15.44 కోట్ల మంది ఓటర్లలో 2.8 కోట్ల మంది ఓటర్లను తొలగించినట్లు ఈసీ తెలిపింది. శాశ్వతంగా వలసపోయిన వారు, మరణించిన వారు, బహుళ రిజిస్ట్రేషన్లు వంటి కారణాల వల్ల ఈ తొలగింపులు జరిగాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు.

## పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే రైజింగ్ 2047

హైదరాబాద్,జనవరి6,(నిజం చెపుతాం)
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసన సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మన పిల్లల భవిష్యత్ ను నిర్దేశించేదే రైజింగ్ 2047 అని తెలిపారు. మనం కీలమైన మలుపు వద్ద నిలబడి ఉన్నామని, 200 బిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థ వద్ద ఉన్నామన్నారు. 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నామని, 3 ట్రిలియన్ డాలర్లకు ఎదిగేలా ప్రభుత్వం కృషి



చేస్తుందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతాం

హైదరాబాద్,జనవరి6,(నిజం చెపుతాం)
గతంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ మొక్కుబడిగా జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఒకే నియోజకవర్గంలోని 4 మండలాలు 4జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని మంత్రి తెలిపారు. మంత్రివర్గంలో చర్చించి జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేపడతామని వెల్లడించారు. శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్ వ్యవస్థీకరణ చేస్తామన్నారు.






## సీనియర్లను తొక్కేసి సీఎం అయ్యాడు

- రేవంత్ రెడ్డిని భార్య గీతమ్మ కట్టేయాలి
- రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని ఎద్దేవా
- బీఆర్ఎస్ కు కడియం శ్రీహరి ద్రోహం చేశారన్న కేటీఆర్
- బాన్సువాడ... బాక్రానంగల్ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జనవరి6,(నిజం చెపుతాం)
వరంగల్ జిల్లా జనగామలో సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్... అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి దిగజారారని, ఆయన పరిస్థితి పిచ్చి పట్టినట్లు ఉందని సెటైర్లు వేశారు. రేవంత్ భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలి, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని అన్నారు.సీఎం రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.



## వరుసగా రెండో రోజూ నష్టాల్లో మార్కెట్లు

- రిలయన్స్, ట్రెంట్ షేర్లలో భారీ అమ్మకాలతో సూచీల పతనం
- సెన్సెక్స్ 376 పాయింట్లు, నిఫ్టీ 71 పాయింట్లు నష్టపోయాయి
- రిలయన్స్ షేరు 4 శాతం , ట్రెంట్ షేరు 9 శాతం మేర డౌన్



న్యూఢీల్లీ,జనవరి6,(నిజం చెపుతాం)
దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా నష్టాల్లో ముగిశాయి. దిగ్గజ షేర్లయిన రిలయన్స్ ఇండస్ట్రీస్, ట్రెంట్ షేర్లలో భారీ అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర ప్రభావం చూపింది. రోజంతా మార్కెట్ సెంటిమెంట్ బలహీనంగానే కొనసాగింది.మంగళవారం నాడు ట్రేడింగ్ ముగిసే సమయానికి, నిఫ్టీ 71.6 పాయింట్లు నష్టపోయి 26,178.70 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, సెన్సెక్స్ 376.28 పాయింట్లు పతనమై 85,063.34 వద్ద ముగిసింది.ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ సీఎల్ఎస్ఏ తన ఇండియా మోడల్ పోర్ట్‌ఫోలియో నుంచి రిలయన్స్‌ను తొలగించిందనే వార్తల నేపథ్యంలో, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ఎనిమిది నెలల్లో ఎన్నడూ లేనంతగా ఇంట్రాడేలో 4 శాతానికి పైగా పడిపోయింది.

# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- ఒక్క ఫోన్ కాల్ తో ఎమ్మెల్యే మీ దగ్గరకే వస్తాడు**

నేరడిగొండ జనవరి 06 (నిజం న్యూస్, ప్రతినిధి ):నేరడిగొండ మండలంలోని నారాయణ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 10 లక్షలతో మంజూరు అయిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి విద్య అవసరమని, విద్యాభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ పాటు పడతానని అన్నారు.అడగకపోయిన గ్రామానికి 1 కోటి 50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించాం, 40 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేల సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు కేసీఆర్ నాణ్యమైన ఉచిత విద్యను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మ ఉష, ఉప సర్పంచ్ జాదవ్ అనూష బాయి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నానక్ సింగ్, జాదవ్ గణేష్, నాయకులు అనిల్ యాదవ్, ఎంపిడిఓ, పచు సింగ్, గులాబ్, రాజు, నజీర్, పవన్, అశోక్, రాం, మరియు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు రమేష్, కృష్ణ, జీవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎంపీ గేడం నగేష్ పరామర్శ

గుడిహత్నూర్, బజారత్నూర్ జనవరి 6 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ పార్లిమెంట్ సభ్యులు, గోడం నగేష్, బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామానికి చెందిన చింతల లక్ష్మణ్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారువారితో నాయకులు రాజేశ్వర్ రెడ్డి, నానం రమణ, కనపర్తి చంద్రకాంత్, మాజీ ఎంపీటీసీ మురళి, నరేందర్ రావు, హనుమంత్ రెడ్డి, రాజిరెడ్డి, సంతోష్ రవితేజా, శ్యామ్ రావు భూమారెడ్డి, పోరెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## శంకర్ యాదవ్ మరణం తీరని లోటు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్, బీంపూర్ జనవరి 6 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)భీంపూర్ మండలంలోని ధనోర గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల శంకర్ యాదవ్, స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. తన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాట్లాడుతూ,శంకర్ యాదవ్ మరణం పార్టీకి మరియు వ్యక్తిగతంగా తనకు తీరని లోటని, ఎల్లప్పుడూ తన గెలుపును కోరుకున్న వ్యక్తి ఈరోజు మా మధ్యలో లేకపోవడం బాధాకరమని అన్నారు. శంకర్ యాదవ్ గారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక



గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్, బీంపూర్ జనవరి 6 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)భీంపూర్ మండలంలోని అర్లి టి గ్రామ మాజీ సర్పంచ్ రౌఫ్ మాతృమూర్తి, ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన నగరాడే దయానంద్, స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు



# గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి వెంకటాపూర్ సర్పంచ్ - ఉప సర్పంచ్

**- ఆడే గజేందర్ కు వినతి**

నేరడిగొండ జనవరి 06( నిజం న్యూస్, ప్రతినిధి,):వెంకటాపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఆడే వెంకట్ రావు, ఉప సర్పంచ్ ఆడే మురళి క్రిష్ణ, వార్డు సభ్యులు, గ్రామస్తుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు ఉండాలని కోరారు మరియు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆడే గజేందర్ దృష్టికి తీస్కుళ్లారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామస్తులు అందరూ కలిసి కట్టుగా ముందుకు వెళ్ళడం చాలా ఆనందకరం అని, అధికార పార్టీతోనే అభివృద్ధి



సాధ్యం అవుతుందని ఆడే గజేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్ ఆడే గంగారాం, ఆడే తుకారాం, కరోబారి ఆడే రుప్లా నాయక్ గ్రామ పెద్దలు ఆడే రాయలు,రాథోడ్ పాల్సురం, విఠల్,రాములు, మొతిరం, రూపావత్ గణేష్, ఆడే అంబరావు తదితరులు ఉన్నారు.

## సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలిపిన ప్యూర్ డైరీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్**

అదిలాబాద్ జనవరి 06,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా మంగళవారం మేప్యూర్ డైరీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ మాట్లాడుతూ తాను సామాజిక సేవ గురించి కొనియాడుతూ మరిన్ని సేవలు చేస్తూ ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆయన అన్నారు . తనకు శాలువాతో సత్కరించి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సర్పంచ్ గడ్డం జగదీశ్ రెడ్డి , లోక ప్రవీణ్ రెడ్డి , గాజుల సాంబశివు, ప్యూర్ డైరీ మేనేజర్ సునీల్ ,రాకేష్, సుశీల్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో కాంపిటీషన్ కు ఆర్జియుకేటి విద్యార్థులు

జనవరి 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నరసాపూర్, మెదక్ జిల్లా) ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించనున్న ‹విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో కాంపిటీషన్ (వి.ఎన్.సి.సి-2026)‹ రెండవ ఎడిషన్లో ఆర్జీయూకేటీ బాసర సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొంటున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక రాష్ట్ర స్థాయి పోటీకి “దృతి ” మరియు “వైకింగ్ ” అనే రెండు బృందాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ శ్రీ వాహిద్ పర్యవేక్షణలో విద్యార్థులు ఈ పోటీ కోసం అత్యంత ఉత్సాహంతో సిద్ధమయ్యారు.గత ఏడాది జరిగిన వి.ఎన్.సి.సి.మొదటి ఎడిషన్లో విద్యార్థులు పాల్గొని, విజేతగా, రన్నరప్ గా రెండు స్థానాలను కైవసం చేసుకొన్నారు. ఆ విజయ స్ఫూర్తితో, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో విద్యార్థులు పోటీ పడుతున్నారు.ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ గారు, ఓ.ఎస్డి. ప్రొఫెసర్ ఈ




మురళీధర్షన్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఖలీల్, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు, సిబ్బంది అందరూ, ఈ విద్యార్థి బృందాలకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఘనవిజయం సాధిస్తారని వారు ఆకాంక్షించారు.

# సోఫీ నగర్ అభివృద్ధిలో రాహుల్ గౌడ్ కృషి

– నిర్మల్ జిల్లా కేంద్రంలోని 14వ వార్డు సోఫీ నగర్ (తారకరామ నగర్) అభివృద్ధికి పొన్నం రాహుల్ గౌడ్ కృషి

జనవరి 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలోని 14వ వార్డు సోఫీ నగర్ (తారకరామ నగర్) లో పేరుకుపోయిన పలు సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక యువకుడు రాహుల్ గౌడ్ పలుమార్లు మునిసిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగింది. దీనికి స్పందించిన మునిసిపల్ కమిషనర్ మంగళవారం రోజున మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులను సోఫీ నగర్కు పంపించడం జరిగింది.పొన్నం రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో డ్రైనేజ్ క్లీన్ చేయటం, రోడ్లపై చెత్త తొలగించటం తోబాటు పలు అభివృద్ధి పనులు కాలనీలో



చేయడం జరిగాయి. దీనికి గాను కాలనీవాసులు పొన్నం రాహుల్ గౌడ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026: రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

జనవరి 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి మాధవిలత కోరారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు రోడ్డు భద్రత మన జీవితంలో అంతర్భాగం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో



చనిపోయిన వారి కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి పరిస్థితి దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు

# ఆదిలాబాద్ జిల్లా బందులో భాగంగా బస్సు డిపో ఎదుట బైటయించిన మాజీ మంత్రి జోగు రామన్న


గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 6 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)రైతుల పంటల కొనుగోలు చేయలేనప్పుడు స్థానిక ఎంపీ ఎమ్మెల్యే ఏ ముఖం పెట్టుకొని జిల్లాలో తిరుగుతారని మాజీమంత్రి జోగు రామన్న ద్వాజమెత్తారు.. రైతుల పంటలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తూ బి ఆర్ఎస్ పార్టీ వరుసగా చేస్తున్న నిరసన కార్యక్రమాలతో రైతుకు అండగా నిలుస్తుంది.. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బందుకు పిలుపునివ్వగా మాజీ మంత్రి జోగురామన్న ఆదిలాబాద్ బస్సు డిపో యేదుట బైటాంచి నిరసన వ్యక్తం చేశారు. డిపో నుండి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు.. కలెక్టర్ వేసిన కమిటీ రైతుల పట్ల బూటకపు కమిటీగా మారిందన్నారు. స్థానిక ఎంపీ ఎమ్మెల్యే రైతుల పక్షన నిలవకుండా స్వార్థపూరిత రాజకీయాల కోసమే హైదరాబాదులో రాజకీయాలు చేస్తూ




రైతన్నను విస్మరిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి తో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున బి అర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా ఊరు -నా సొసైటీ అంతా నా ఇష్టం అంటున్న సీఈఓ.

నేరేడుచర్ల, జనవరి 6/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న పీఏసీఎస్ సీఈఓ గుండు వెంకన్నపై చర్యలు తీసుకోవాలని అదే కార్యాలయంలో స్టాఫ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న జింకల భాస్కర్ మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆరోపించారు. కార్యాలయం తెరిచి ఉంచాల్సిన సమయంలో ఆయనకు ఇష్టం వచ్చినట్లు తాళాలు వేసుకోని వెళుతుండడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఇదేమటని ప్రశ్నిస్తే నా ఇష్టం నాఊరు.. నా సోసైటీ నేను అంతే చేస్తా అని సమాధానం ఇస్తున్నాడని వాపోయాడు. అధికారులు చొరవ తీసుకోని ఈ విషయంపై విచారణ చేపట్టి సీఈఓపై చర్యలు తీసుకోవాలని భాస్కర్ కోరారు. ఈవిషయంపై సీఈఓ



వెంకన్నను వివరణ కోరగా భోజన సమయంలో తాళం వేసుకోని ఇంటికి వచ్చానని సమాధానం ఇచ్చాడు.

## శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

నేరేడుచర్ల, జనవరి 6/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల శ్రీ కోదండ రామాలయంలో కొలువైన అంజనేయుడికి మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నర్సింహ తేజ ఆధ్వర్యంలో ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె పంచదార, కొబ్బరి నీళ్లు వివిధ రకాల పండ్ల రసాలతో వేద మంత్రాలతో సాంప్రదాయ స్ధంగా అభిషేకం చేశారు. ప్రత్యేకంగా తమలపాకులతో అష్టోత్తర, పుష్పార్చన, విశేష పూజలు జరిపి వడమాల, పూలమాలతో అలంకరించారు. ఆలయ ఆవరణలో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞాన్ని నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయ మండపం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం తీర్థ ప్రసాదాలను ఆలయ కమటీ పంపిణీ చేసింది.



# మేడారం గ్రామంలో ఉచిత పశువైద్య శిభిరం

**- వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సన్నీ.**

నేరేడుచర్ల, జనవరి 6/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న మండలంలోని మేడారం గ్రామంలో ఉచిత పశువైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సన్నీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 : 30కి నిర్వహించే ఉచిత పశు వైద్య శిభిరంను పశు పోషకులు ఎసద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కార్యదర్శి తెలిపారు



# అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఇరుముడి మహోత్సవం

**- ఇరుముడి కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు-**

కోదాడ, జనవరి 06(నిజం చెపుతాం)కోదాడ లోని శ్రీరంగపురం అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుడు కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడిని స్వామివారికి సమర్పించి భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుర్రి గోపయ్య, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లు



వెంకటరెడ్డి జెసిబి, జై హనుమాన్ ఇండస్ట్రీస్ అధినేత బొలిశెట్టి రాము, దేవాలయ వైస్ చైర్మన్ చిత్తలూరు వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, మల్లు రోహిత్ రెడ్డి, సిరంశెట్టి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన శ్రీనివాస్, బోడ శివలింగయ్య, అవిరే వెంకటేశ్వర్లు, శంకర్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# భీమా రంగంలో 100% ఎఫ్‌డీఐ దేశానికే ప్రమాదం..

**- భీమా రంగంపై విదేశీ గుత్తాధిపత్యమా? ఎస్.ఎస్. శ్రీనివాసరావు ధ్వజం....**

కోదాడ, జనవరి 06(నిజం చెపుతాం)దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం అత్యంత విచారకరమని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కోదాడలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల దేశీయ పొదుపు నిధులు విదేశీ కంపెనీల పరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, విదేశీ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేయడం వల్ల దేశ భద్రతకు, సామాన్యుల పాలసీల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.సామాన్య ప్రజల నమ్మకానికి చిహ్నమైన భీమా రంగాన్ని లాభాపేక్ష కలిగిన




విదేశీ సంస్థలకు అప్పగించడం వల్ల పాలసీదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పునరలోచన చేసి వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రత పాటించటంపై అవగాహన

**- వైద్య అధికారి పున్న నాగిని.**

నేరేడుచర్ల, జనవరి 6/నిజం చెపుతాం న్యూస్: ఎస్సీ.బాలుర హాస్టల్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, వ్యాధుల నివారణ, విద్య, క్రమశిక్షణ, ప్రభుత్వ సంక్షమ పథకాలు జీవన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులకు శుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావడం మరియు ఒత్తిడిని నియంత్రించుకోవడం గురించి సూచనలు ఇచ్చారు .భద్రతా చర్యలపై సమాచారం అందించబడింది. విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఆరోగ్యకరమైన మరియు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అనుసరించాలని తెలిపారు. జలుబు, దగ్గు తదితరాలుతో ఉన్నవారిని పరీక్షంచి చికిత్స అందించారు.పీహెచ్



సి వైద్యాధికారి డా॥ పున్ననాగిణి సిహెచ్ఓ:సాల్వద్రిశ్రీనివాస్,ఎంఎల్‌హెచ్‌పి జి. విద్య,హెల్త్‌అసిస్టెంట్ జి.ఎం. నర్సయ్య వార్డెన్ : దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# మీసాల కాశయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలి

పాలక వీడు జనవరి 6 నిజం చెబుతాం న్యూస్ ఈరోజు పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మరియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కాశయ్య నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడేవారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినారని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు జూలకంటి రంగారెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మరియు పారేపల్లి శేఖర్ రావు ఎంపీపీ గా ఉన్న సందర్భంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశాడని ఆ కాలంలో గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు అంతేకాకుండా పదవి ఉన్నా లేకున్నా ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని తెలిపారు అంతేకాకుండా దళిత బహుజన రైతు కూలీల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మీసాల కాశయ్య అని ఆయన కొనియాడారు ఎర్రజెండా ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన గొప్ప వ్యక్తి



అని ఆయన ఆశయ సాధన అంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళి అని పేర్కొన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎర్రజెండా పోరాట ఫలితంగా ఆనాడు యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని నేడు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ మన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ జిరాంజీ అనే పేరు మీద ఒక స్కీం లాగా తీసుకువచ్చే విధంగా పార్లమెంట్లో బిల్లును ఆమోదించిందని ఇది వ్యవసాయ కూలీలకు తీవ్రమైనటువంటి నష్టాన్ని చేకూరుస్తుందని వెంటనే ఆ బిల్లును రద్దుచేసి యధావిధిగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు నిరంతరం వ్యవసాయ కూలీలు రైతులు యువజనలు మహిళలు మీద వృత్తుల్లో పనిచేసే వారి సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం నన్నెపంగా రమేష్ పరంగి కృష్ణ పాత కోటి వెంకటి మాతంగి జాన్ దేవరకొండ దేవేందర్ సామిల్ మరియు కాశయ్య భార్య బిక్షమ్మ కుమారుడు చంటి మరియు కూతుర్లు అల్లుళ్లు మరియు అభిమానులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ తో ఓటర్ ముసాయిదాల పై బిఆర్ఎస్,టీడీపీ, బీజేపీ నాయకులు భేటీ

**- -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల పై స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ తో టిఆర్ఎస్, టిడిపి, బిజెపి నాయకులు భేటీ**

ఇబ్రహీంపట్నం, జనవరి 6 (నిజం చెపుతాం)–: జిల్లాలో ఉన్న 6 మున్సిపాలిటీలలో ఓటర్ల అవకతవకలపై 355 ఫిర్యాదులు రాగా, ఇబ్రహీంపట్నం మున్సిపల్ నుండే 250 ఫిర్యాదులుఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మాలకోడూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఓటును తొలగించాలని ఫిర్యాదు చేసిన నాయకులుఅవకతవకలు పై ఫిర్యాదు చేస్తూ, సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని



రవీందర్, దీ=ూ నాయకులు నిట్టు జగదీశ్, మడుపు వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాయనకు జన్మదిన శుభాకాంక్షలు: అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి మస్జీద్ బండ జనవరీ 6 మంగళవారం ( నిజం చెపుతాం న్యూస్ ) శేర్లింగంపల్లినియోజకవర్గం మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో ప్రత్యేకంగా కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా పెద్దాయనకు దేవుడు మంచి ఆయువారోగ్యాలు ఇవ్వాలని మనసారా ఆకాంక్షంచారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, ఓబిసి రాష్ట్ర సమన్వయకర్త హరి కిషన్, రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాజ్ ఖాన్,న్ స్ యూ ఐ అధ్యక్షులు చంద్రమౌలి తదితరులు పాల్గొన్నారు



# పెద్దాయనకు జన్మదిన శుభాకాంక్షలు.

**- అనిల్ కుమార్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జనవరి 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో ప్రత్యేకంగా కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా పెద్దాయనకు దేవుడు మంచి ఆయువారోగ్యాలు ఇవ్వాలని మనసారా ఆకాంక్షంచారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, ఓబిసి రాష్ట్ర సమన్వయకర్త హరి కిషన్, రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాజ్ ఖాన్, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు చంద్రమౌలితదితరులు పాల్గొన్నారు.



# మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఆర్ బాబు నాయక్

షాద్ నగర్ జనవరి 6( నిజం చెపుతాం)బీ ఫరూక్ నగర్ మండలం సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా వెలిజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ఎన్నికయ్యారు. ఫరూక్ నగర్ మండల సర్పంచ్ల సంఘం ఎన్నిక సందర్భంగా బాబు నాయక్ కు ఈ అవకాశం దక్కింది. మండలంలో అత్యధిక మెజార్టీ సాధించిన సర్పంచులలో ఆయన ఉన్నారు. మంగళవారం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా సర్పంచ్ బాబు నాయక్ కు ఈ అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు బాబు నాయక్ ను సన్మానించారు. బాబు నాయక్ మరింత రాజకీయంగా రాణించాలని గొప్ప పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షంచారు. అనంతరం గ్రామస్తులు అదే విధంగా ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్, ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ లను ఫరూఖ్ నగర్ మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో వెల్జర్ల గ్రామ కాంగ్రెస్ నేతలు జాంగారి జంగయ్య, జాంగారి రవి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ, మార్కెట్ కమిటీ డైరక్టర్ జానం పేట సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# చికిత్స కన్నా నివారణ మేలు

**- కృత్రిమ గర్భాదారణతో మేలు జాతి పశుసంపద మండల పశువైద్యాధికారి డాక్టర్ జెసి క్రాంతి**

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 6 నిజం చెపుతాం రైతులు తమ పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు చికిత్సలు చేయడం కంటే రాకుండా ఉండేందుకు నివారణ టీకాలు వేసుకోవడం చాలా ఉత్తమం అని శ్రిగాపూర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ జె సి క్రాంతి అన్నారు. మంగళవారం నాడు మండలం లోని కుజలంపాడు గ్రామంలోజిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు సాధారణ చికిత్సలు చేశారు ఈ సందర్భంగా గ్రామ పాడి రైతులకు పశువులలో వచ్చే వ్యాధులు దూడలకు వచ్చే వ్యాధులు గర్భ




కోసం వ్యాధులు గురించి అవగాహన కల్పించారు మరియు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మందులను అందజేశారు ఈ సందర్భంగా గ్రామంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు దూడలకు నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి గోపాలమిత్ర సూపర్వైజర్ ఏ తుక్కారెడ్డి గోపాల మిత్రులు జి నాగ్గొండ పి సంతోష్ కుమార్ ఏ సాయిలు పి రాజేంద్ర రావు పాడి రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## రవాణా శాఖలో జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు

ఊర్కొండ జనవరి 6 నిజం చెపుతాంనాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ కల్వకుర్తి రవాణా శాఖ అధికారి ఆర్టీవో అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జనవరి 6 రోజున జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి ఆవరణలో వాహన వినియోగదారులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి, రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. రవాణా శాఖ సిబ్బంది. ఉరుకొండ మండల సర్పంచ్. ఉప సర్పంచ్. గుణగుంటపల్లి ఉప్పు సర్పంచ్. . ఊర్కొండ మండల వివిధ పార్టీల



సంబంధించిన జిల్లా. మండలనాయకులు. వార్డ్ మెంబర్స్. యువకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల సంఖ్యను తగ్గించాలి

**- సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్,బండ్లపల్లి సర్పంచ్ బర్ల వెంకన్న**

నాగారం,డిసెంబర్ 06.నిజం చెపుతాం...జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గ్రామ ప్రజలకు యువకులకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ సర్పంచ్ బర్ల వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 26,వేల రోడ్డు ప్రమాదాలు 8,ఎనిమిది వేల మరణాలు సంభవిస్తుండగా ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల ద్వారా 22 మంది ప్రాణాలు కోల్పోతున్నారని మాట్లాడినారు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్లో రావడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్. సీటు బెల్టు వాడాలని రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలని సాంస్కృతిక



సారధి కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జోగు సరళ . సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. కుందమల్ల నాగలక్ష్మ. ములకలపల్లి మల్లమ్మ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సిరికొండ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన జిల్లా తుడిషం అమృత రావు ను ఘనంగా సన్మానం..

ఇచ్చోడ జనవరి 06,(నిజం చెపుతాం: అదిలాబాద్ జిల్లా సిరికొండలో నూతనంగా ఎన్నికైన జిల్లా సార్ మేడి తోడుసం అమృత్ రావు కి మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మంగళవారం సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ఉప సర్పంచ్ తోకల రాజు ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్, మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్,వార్డు సభ్యులు షేక్ ఇమామ్, రామారావు,తుడుం దెబ్బ అధ్యక్షులు కుంద్రమ యాదవ్ రావు, కోట్నాక్ పాండు పటేల్ విద్యార్థి సంఘం అధ్యక్షులు మహేందర్ మాజీ సర్పంచ్ గేడం దత్తు, ఏఎంసీ. డైరెక్టర్లు చౌవాన్ ప్రకాష్, ఆనందరావు, కొండపూర్ ఉప సర్పంచ్ బాదు పటేల్, షేక్ అలాం,



ఎండి రసిద్, బత్తుల రామన్న, గురుమూర్తి, కే. రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**- పోలీసుల అక్రమ అరెస్టుకు బిఆర్ఎస్ నాయకులు భయపడరు...**
**- మండల అధ్యక్షులు ఏనుగుకృష్ణారెడ్డి**

ఇచ్చోడ జనవరి 06,(నిజం చెపుతాం):ఆదిలాబాద్ కేంద్రంలో రైతన్నకు మద్దతుగా రంగు మారినా సోయా వెంటనే కొనుగోలు చెయ్యాలి అని మంగళవారం ఆదిలాబాద్ బంద్ కు పిలుపునిచ్చిన మాజీ మంత్రి జోగు రామన్న ను పోలీసులు అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గు చేటు అని, వెంటనే జోగు రామన్నాను విడుదల చెయ్యాలి అని, రైతుల కోసం నిరసనలు తెలిపితే అరెస్టులు చేస్తారా, రైతుల తరుపున ప్రభుత్వని నిలదిస్తున్న జోగు రామన్న ను బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గు చేటు అని వెంటనే జోగు రామన్న ను విడుదల చెయ్యాలి అని, రంగు మారినా సోయను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి అని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలి డిమాండ్ చేస్తూ ఇచ్చోడ మండల కేంద్రం లో రాస్తారొకో చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈ



కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, పాండురంగ్, రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ రమేష్, నర్వాడే రమేష్, సర్పంచ్ నర్వాటే ఈశ్వర్, ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, ప్రవీణ్, సర్పంచ్ ప్రవీణ్,సర్పంచ్ అజిత్, మరియు, సాబీర్, గణేష్, ప్రవీన్, మండల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ పాయింట్లలో మాలలకు తీవ్ర నష్టం

**- మాల ప్రజాప్రతినిధులు మౌనం వీడాలి**
**- మాల మహానాడు డిమాండ్**

జనవరి 6: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లుతో రోస్టర్ పాయింట్లలో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్వీనర్ కుంటోల్ల వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, సర్పంచులు సహా ప్రజాప్రతినిధులందరూ స్పందించి మాలల తరఫున గళమెత్తాలని పిలుపునిచ్చారు. శీతాకాల అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వల్ల మాలలకు జరుగుతున్న నష్టం, రోస్టర్ విధానంలోని లోపాలపై చర్చించాలని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మాల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న అన్యాయాలపై ధైర్యంగా గళమెత్తిన ఎమ్మెల్యే . ఆర్. నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇతర మాల ప్రజాప్రతినిధులు కూడా నాగరాజును ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్న భట్టి విక్రమార్క, వివేక్ వెంకటస్వామి, ప్రసాద్ కుమార్ వంటి నాయకులు ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల విషయంలో మౌనం వీడి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. మాల సామాజిక వర్గ సమస్యల కోసం అసెంబ్లీలో గళం విప్పే ప్రతి ప్రజాప్రతినిధికి మాల



మహానాడు జేఏసీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మాలల హక్కుల కోసం పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా నాయకులు ఎలుమల రాజేశ్వర్, ఈ. పురుషోత్తం, దోనగిరి లక్ష్మణ్, దొంగరి రాజలింగం, గంగాధర్, ఏర సాంబయ్య, మౌర్య లింగం, ఎలుమల ముత్తన్న, ఏర గంగాధర్, ప్రభాకర్, బత్తుల చిన్నయ్య మాల కులస్తులు మాలల హక్కుల పోరాట సమితి తదితరులు పాల్గొన్నారు.

## లంకమల్లారం పంచాయతీలో ప్రజా బాట






**- క్షత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట**
**- గడప గడపకు వీధి వీధికి వెళ్లి గ్రామస్తులు పడుతున్న విద్యుత్ సమస్యలపై అధికారులకు విస్తరిస్తున్న**
**- లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు (నిజం చెపుతాం)బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంకమల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా, గతంలో ఏర్పాటు చేసిన కరెంట్ ఫోల్స్ మధ్య గల దూరం ఎక్కువగా ఉండటంతో మీటర్ల సర్వీస్ వైర్లు తెగిపడి పలు ప్రమాదాలను ప్రజలంతా ఎదురుకొంటున్నామన్నారు. ఒకరింటి మీద నుండి మరొక ఇంటిపై సప్లై ఉండటంతో నూతన నిర్మాణాలకు ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోయారు. కొన్ని విద్యుత్ ఫోల్స్ రోడ్డు సైడ్ కాకుండా ఇంటి లోపల కనెక్షన్స్ ఉండటంతో ఆ వీధి రోడ్డంతా చీకటిమయంగా ఉంటున్నాయని అధికారులకు సర్పంచ్ తెలియజేశారు. కరెంట్ అజిస్టెంట్ లేక నిత్యం వీధి లైట్లు వెలుగుతూనే ఉన్నాయన్నారు. కరెంట్ డ్రాప్-ఔట్ ఎక్కువగా ఉంటుంది అని నూతన కరెంట్ ఫోల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సోలార్ సిస్టంతో స్మశాన వాటిక మోటరుకు కరెంట్ సప్లై ఏర్పాటు చేయవలసింది సంబంధిత సిబ్బందిని లంకమల్లారం సర్పంచ్ కోరాడమైనది. తదుపరి రైతులకు సరైన విద్యుత్ అందించి వ్యవసాయ సాగుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అవసరమైతే రైతులకు అదనపు సర్వీస్ మోటర్లకు నూతన కనెక్షన్స్ అందించే విధంగా చూడాలన్నారు. వ్యవసాయ సాగులో పనికి రాని ఫోల్స్ ను తొలిగించి అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. ట్రాన్స్ఫర్ కు విద్యుత్ క్యాపాసిటి సరిపోకుంటే అదనంగా మరొక విద్యుత్ ట్రాన్స్ఫర్ ను నియమించాలని అధికారులను సర్పంచ్ పూనెం రమేష్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఈ లారెన్స్, లైన్ మ్యాన్ శ్రీను, ఏఎల్ఎం సంపత్ కుమార్, అసిస్టెంట్ వర్కర్ విజయ్, గ్రామస్తులు బొగ్గం సత్యం, కణితి సుబ్బారావు, గనిబోయిన సుధీర్, పూసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజిటిటియాఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి

నిజం న్యూస్ జనవరి 06 పి జి టి టీఎఫ్-2026 వాల్ క్యాలెండర్ మరియు పోస్టర్లను ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీ నాగిరెడ్డి గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వాసవి దేవి గారు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మ , టీ జి టి ఎఫ్- రాష్ట్ర సహాధ్యక్షులు నునావత్ భీమ్ సింగ్ , ఏన్కూరు మండల అధ్యక్షులు బానోత్ హథిరామ్ నాయక్ , ప్రధాన కార్యదర్శి గుగులోత్ నాగేశ్వరరావు , జిల్లా కార్యదర్శులు గుగులోత్ హరికిషన్ , జరుపల శ్రీనివాసరావు గల్, లకావత్ రాంలాల్ ,మండల ఉపాధ్యక్షులు గుగులోతు రవిలాల్ , జరపల హుస్సేన్ ఉ



పాధ్యాయులు లకావత్ చంద్రశేఖర్ , తేజావత్ నరసింహారావు , భూక్యా సేవ్యా , రాఘవరావు ,శంకరరావు రాంబాబు ,శ్రీరామ్ , పుల్లయ్య , నరసింహారావు ,కస్తూరిబాయి గ, వర్జీనియ గారు,సులోచన , విజయలక్ష్మ , రికార్డు అసిస్టెంట్ ఇక్బాల్ సిఆర్పిలు కృష్ణ ప్రసాద్ ,శివాజీ గారు,సుమన్ గారు, హరిత , మెసెంజర్ గిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్(డి) రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం హైదరాబాదులో





**- 31జిల్లాల రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిఆర్ఎస్(డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం జనవరి 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ లో,టిఆర్ఎస్ ( డి) రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైజింగ్ తెలంగాణ అని కల్లబొల్లి మాటలు చెప్తుందని, అదేవిధంగా తెలంగాణకు ఫుట్బాల్ ప్లేయర్ ను తీసుకొచ్చి 100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందని తెలియజేశారు. అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, రైతుబంధు 15వేల రూపాయలు ఇవ్వలేదని, మహిళలకు తులం బంగారం , 2500 ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు లేవు. 30 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షమ బోర్డు లేదు. ఆరోగ్యశ్రీ కార్డు లేదు, ఉచిత విద్య లేదు, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందముగా ఉన్నది. బీసీలకు. 42 శాతం రిజర్వేషన్లు లేవు. గోదావరి జలాలపై స్పష్టత లేదు, మంత్రులకు అవగాహన లేదు, ఎమ్మెల్యేలు సాధారణ కార్యకర్తలుగా మిగిలిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని, అసెంబ్లీని ముట్టడిస్తామని టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేడి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తోడేడి స్వరూప, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల మంజుష, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వాసంపల్లి ఆనందబాబు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుంటుక సంపత్, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సిలివేరి ఇంద్ర గౌడ్, భద్రాచలం ఇంచార్జ్ తోడం సీత, పినపాక ఇంచార్జ్ యూకే జ్యోతి, పార్టీ ట్రెజరర్ బోడి కే శివప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం మారుతి, రాష్ట్ర కమిటీ సభ్యులు మందా లావణ్య, పోచబోయిన రేఖ, వల్లూరి శ్రీలత, మమత, కొత్తపల్లి శారద, అంజనీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఇల్లు ఒక దేవాలయం... నేనక్కడ ఒక పూజారిని మాత్రమే!

పురాణ పురుషులు రాముడు, కృష్ణుడు ఎలా ఉంటారన్నది ఆయా పాత్రల పోషణ ద్వారా చూపించి, అశేష ప్రేక్షకుల మనఃపలకంపై చెరగని ముద్రను వేసిన విశ్వవిఖ్యాత నట సార్వ భౌముడు... తెలుగువారి ఆరాధ్యనటుడు, నటరత్న నందమూరి తారకరామారావు మూడు దశాబ్దాల పాటు నివసించిన ఇల్లది!వెయ్యి గజాల విస్తీర్ణంలో నిర్మితమైన ఆ



ఇంటిని 1953లో ఎన్టీఆర్ కొనుగోలు చేశారు. ఆ ఇంటిని ప్రముఖ నటుడు కస్తూరి శివరావు నుంచి ఎన్టీఆర్ కొన్నారని చాలా మంది అనుకుంటారు. అయితే, అది బెంగాల్ కు చెందిన వారి నుంచి కొనడం జరిగింది. ఆ ఇంటి పక్క ఇల్లు కస్తూరి శివరావు గారిది!ఇక ఎన్టీఆర్ ఇల్లు ఎదురుగా వున్నది దర్శకరత్న దాసరి నారాయణరావు గారి ఇల్లు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇంటర్నేషనల్ హంగర్ రిలీఫ్ సర్వీస్ కార్యక్రమం

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**
**- రిక్ష కాలనీలో 30 మందికి నిత్యవసర వస్తువుల పంపిణీ**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జనవరి 06 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని రిక్ష కాలనీలో జరిగిన ఇంటర్నేషనల్ హంగర్ రిలీఫ్ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో మణుగూరు రిక్ష కాలనీలోని కార్మికులు, వికలాంగులు, స్కావెంజర్స్‌కు చెందిన మొత్తం 30 మందికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌సి ముత్తంశెట్టి నాగేశ్వర రావు హాజరై, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎం. శ్రీనివాస్, ట్రెజరర్ ఏ. నాగేశ్వరరావు, లయన్ సభ్యులు_. చంద్రమోహన్, డాక్టర్ సమ్మయ్య పాల్గొని లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, పేదలు, కష్టాల్లో ఉన్న వర్గాల సంక్షమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన పెద్దలందరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# మాల నాయకుల్ని అరెస్ట్ చేయడం సరైనది కాదు

**- మాలల నాయకుల అరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అల్లాడి పాల్ రాజ్**



భద్రాచలం జనవరి 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ లో మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రెస్ మీట్ నిర్వహిస్తున్న మాలలు నాయకులను అక్రమ అరెస్టుల కు నిరసనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు శాతం మాలలకు రిజర్వేషన్ కావాలని మాలల నాయకులు ప్రెస్ మీట్ పెడుతుంటే అక్రమంగా ఈ ప్రభుత్వం అరెస్ట్ చేయడం అప్రజా స్వామిక మని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు రోస్టర్ విధానాన్ని అమలుపరచడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని ఆయన తెలిపారు మాలల హక్కులను అడిగినందుకే అరెస్టు చేయటం సరైంది కాదని ఆయన అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీని మాలలు భుజాన వేసుకొని గెలిపించారని అది రేవంత్ రెడ్డి మర్చిపోవడం సరైంది కాదని ఆయన తెలిపారు రిజర్వేషన్లలో మాలలకు అన్యాయం జరిగిందని ఏడు శాతం మాలలకు రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో మాలల ఉద్యమానికి నాంది పలుకుతామని ఆయన అన్నారు.

# అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి....!

**- శివారు ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు చేయడం అభినందనీయం**
**- దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు పూజల లక్ష్మ**




భద్రాచలం జనవరి 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో గత సంవత్సర కాలంగా అసాంఘిక శక్తులు పెట్రేగిపోతూ దాడులు హత్యల వరకు వెళ్తున్నారని వారి పట్ల పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజ లక్ష్మ కోరారు. మంగళవారం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాజుపేట జగదీష్ కాలనీ ఏఎంసీ కాలనీలలో అకస్మాత్తుగా తనిఖీలు చేసి అనుమానితులను అదుపులో తీసుకోవడం ద్వారా ప్రజలకు మనోధైర్యం కలిగిందని అన్నారు. ఇటువంటి తనిఖీలు పట్టణ వ్యాప్తంగా ఉన్నటువంటి శివారు కాలనీలలో నిర్వహించాలని కోరారు. భద్రాచలం శాంతి భద్రతల పట్ల ఎస్పీ తీసుకున్న చొరవను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పట్టణంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెట్టడం వల్ల మద్యం యువకులకు విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తుందని ఆ కారణంతోనే మద్యం మత్తులో యువకులు చనికావేశంలో అనేక రకాల తప్పులకు పూనుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మద్యంతోపాటు గంజాయి వంటి మత్తు పదార్థాలను యువతకు అందకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా యువకులకు ప్రత్యేక సెమినార్లు నిర్వహించి యువకులను చైతన్యవంతులు చేసి మత్తు పానీయాల వైపు వెళ్లకుండా చూడాలని కోరారు. ఇటీవల కాలంలో మహిళలు యువతులు సైతం సాయంత్రం ఏడు దాడితే బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి వస్తుందని వీటికి ప్రధాన కారణం మత్తు పదార్థాలేనని అని అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు సాంస్కృతిక క్రీడా పోటీలను సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు భద్రాచలం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం - శ్రీ చైతన్య స్కూల్‌లో బస్సుల తనిఖీ







**- జూనియర్ కాలేజ్, హై స్కూల్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం**
**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య,**
**- ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ బీ జనవరి 06 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థుల ప్రాణ భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని మణుగూరులోని శ్రీ చైతన్య స్కూల్, జూనియర్ కాలేజ్ మరియు హై స్కూల్‌లలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.శ్రీ చైతన్య స్కూల్ ప్రాంగణంలో ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. స్కూల్‌కు చెందిన బస్సుల పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్, పర్మిట్‌లను అధికారులు సమగ్రంగా తనిఖీ చేశారు. అలాగే బస్సు డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించి, వారి నైపుణ్యాలను పరీక్షంచారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల భద్రత విషయంలో ఏ చిన్న నిర్లక్ష్యానికి కూడా తావివ్వకూడదని ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్ సూచించారు. అదేవిధంగా జూనియర్ కాలేజ్ మరియు హై స్కూల్‌లలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనాల్లో ప్రయాణించే సమయంలో పాటించాల్సిన నియమాలు, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా రోడ్డు భద్రత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫారుక్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి,కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్లు, బస్సు ఓనర్లు పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై బాధ్యత పెరుగుతుందని, భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించుకోవచ్చని అధికారులు తెలిపారు

# అభివృద్ధి పనులను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ జనవరి 06(,నిజం న్యూస్, ప్రతినిధి ):నేరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో జరుగుతున్న సైడ్ డ్రైన్ మరియు రోడ్డు పనులను ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. అంతకుముందు గ్రామంలో గల జగదాంబ దేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రాచలం గర్వించదగ్గ ప్రతిభ: మిస్ టీన్ తెలంగాణః ప్రీతి యాదవ్‌కు ఘన సన్మానం

**- హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్: వ్యవస్థాపకులు అల్లాడి అల్లాడి వెంకటేశ్వరరావు**




భద్రాచలం, జనవరి 6:(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణానికి చెందిన యువతి ప్రీతి యాదవ్ ఇటీవలే ःమిస్ టీన్ తెలంగాణః కిరీటాన్ని కైవసం చేసుకుని జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటారు. ఈ సందర్భంగా ఆమె సాధించిన విజయాన్ని అభినందిస్తూ, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వరరావు తో పాటుగా హ్యూమన్ రైట్స్ టీం ఆమెను ఘనంగా సన్మానించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతం నుండి వెళ్లి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రీతి యాదవ్ యువతకు ఆదర్శమని కొనియాడారు. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రం నుండి ఇలాంటి ప్రతిభావంతులు వెలుగులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు: ప్రీతి యాదవ్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ప్రోత్సాహం భవిష్యత్తులో ఆమె మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించాలని ఆకాంక్షంచారు ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ప్రతినిధులు, ప్రీతి యాదవ్ కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలియజేశారు. తన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, తనను ప్రోత్సహిస్తున్న పెద్దలకు ప్రీతి యాదవ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వాహనాలతో జాగ్రత్త వహించాలి..

**- నాగారం ఎస్సై చిరంజీవి సూచన**




నాగారం,జనవరి 06.నిజం.చెపుతాం...జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నాగారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాగారం పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు సంయుక్తంగా సూర్యాపేటఉజనగామ జాతీయ రహదారి 365బీపై ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీల ప్రతినిధులను ఉద్దేశించి నాగారం ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, భారీ వాహనాల వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఎక్కడపడితే అక్కడ భారీ వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురై ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.వాహనాలు నడిపేటప్పుడు డిఫెన్స్ డ్రైవింగ్ పద్ధతులు పాటించాలని, వేగ నియంత్రణతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని లారీ డ్రైవర్లకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, పోలీసు సిబ్బంది, లారీ డ్రైవర్లు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# మణుగూరులో యదేచ్చగా మట్టి తోలకాలు





**- ప్రజల్లో భయాందోళన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జనవరి 06 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో యదేచ్చగా మట్టి తోలకాలు కొనసాగుతున్నాయి. గల్లీల్లో అధిక వేగంతో ట్రాక్టర్లు దూసుకుపోతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ ట్రాక్టర్లకు కనీసం నెంబర్ ప్లేట్లు కూడా లేకపోవడం గమనార్హం.మరికొందరు డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ట్రాక్టర్లపై డెక్కులు ఏర్పాటు చేసుకొని, చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, అక్రమ మట్టి తరలింపులపై చర్యలు తీసుకోవాలని, అలాగే ట్రాక్టర్ డ్రైవర్లపై కఠినంగా తనిఖీలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా పైఅభ్యంతరాలను నిశితంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



జనవరి 06 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాపై ఉన్న అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వేరు వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ప్రచురణ ప్రక్రియపై వివరించారు.ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.మున్సిపాలిటీల వారీగా ఇప్పటివరకు ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను సమీక్షంచి, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు.ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఈ నెల 9వ తేదీ వరకు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.అందిన ఫిర్యాదులను వార్డు అధికారులు, బీఎల్‌ఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10వ తేదీన మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్‌ల వారీగా తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా, మ్యాపింగ్, వలస ఓటర్లు, చిరునామాలు తదితర అంశాలపై తమ అభ్యంతరాలు, సందేహాలను వ్యక్తం చేయగా అధికారులు వాటిని నివృత్తి చేశారు.ఫిర్యాదులకు సంబంధించి పూరించాల్సిన వివిధ ఎన్నికల ఫారములపై వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విషం వడ్డిస్తున్న ఃఫాస్ట్ ఫుడ్ః సెంటర్లు:జన్నారంలో సామాన్యుల ప్రాణాలకు గ్యారెంటీ ఏది?

**-చైన్ ముక్కల స్థానంలో ఃపిండి ముద్దలుః.. నల్లటి ఆయిల్‌తో నరకప్రాయం!**
**- ప్రశ్నించిన ఉప సర్పంచ్‌కే యజమాని వార్నింగ్: ఃఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోః..**
**- నిబంధనలు గాలికొదిలేసి డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం:అధికారులు నిద్రపోతున్నారా?**




జన్నారం,జనవరి 06,(నిజం చెపుతాం న్యూస్)మీరు ఫాస్ట్ ఫుడ్ ఇష్టంగా తింటున్నారా? అయితే జాగ్రత్త!మీరు తినేది చైన్ రైస్ కాదు..మైదా పిండి కలిపిన చైన్ చర్మం.మీరు రుచి అనుకుంటున్నది అమృతం కాదు..ప్రాణాలు తీసే స్లో పాయిజన్.మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు కాసుల కక్కుర్తి కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.చైన్ అని అడిగితే..పిండి వడ్డిస్తారా?మంగళవారం నాడు జన్నారంలోని ఃన్యూ స్వాద్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ః లో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం.కవ్వాల్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నల్ల తెగల విష్ణు అక్కడ చైన్ నూడుల్స్ ఆర్డర్ చేయగా,అందులో చైన్ ముక్కలకు బదులుగా కేవలం పిండి ముద్దలు దర్శనమిచ్చాయి.cఇదేంటి ఇలా ఉంది?c అని ప్రశ్నించిన ఉప సర్పంచ్‌కు,యజమాని రమేష్ ఇచ్చిన సమాధానం విని వినియోగదారులు షాక్ తిన్నారు.cమేము ఇంతే ఇస్తాం..ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో,ఎక్కడైనా ఇంతే ఉంటుందిc అంటూ సమాధానం ఇచ్చారు.ఒక ప్రజా ప్రతినిధినే అంతా అహంకారంగా మాట్లాడారంటే,సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన  కుంటాల (కే) సర్పంచ్ ఆత్రం గంగారాం - ఉప సర్పంచ్ తొడసం లక్ష్మణ్



నేరడిగొండ జనవరి 06 ( నిజం న్యూస్ ప్రతినిధి ): నేడు నేరడిగొండ మండలంలోని కుంటాల (బి) గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్  పాల్గొని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో సర్పంచ్ల మీటింగ్ అని చెప్పి ,తెలంగాణ భవన్ తీస్కెళ్లారు నేను కాంగ్రెస్ వాదిని కాంగ్రెస్ పార్టీలోని ఉంటా అధికార పార్టీతోనే నా గ్రామ పంచాయతీ అభివృద్ధి జరుగుతుంది అని ఈ రోజు నా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకున్న అని అన్నారు ఈ సందర్భంగా ఆడే గజేందర్  మాట్లాడుతూ, ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజ్ఞతకే వదిలేస్తున్నాని, ఇంత దిగజారుడు రాజకీయాలు బిఆర్ఎస్ కి సాధ్యం అని అన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉంటానని తెలిపారు. మాజీ సర్పంచ్ అడం సుజాత, గణపతి, దేవరి బుజంగ్ రావు, మహాజన్ గంగారాం,అడం బాపురావు,సిడం భూమన్న, ప్రభు, బాపురావు తదితరులు ఉన్నారు.

# భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..




శేరిలింగంపల్లి, జనవరి 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ అక్షత ప్రతినిధి: శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని  వివేకానంద సేవా సంఘం వారు నిర్వహిస్తున్న ఓం సాయి వృద్ధాశ్రమం లో ని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి, అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్ళు ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము, శేఖర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు





శేరిలింగంపల్లి, జనవరి 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు... శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్.ఈరోజు మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్  జన్మదిన వేడుకలు ఈరోజు మసీద్ బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని పలు డివిజన్ల నుండి అభిమానులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున వచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ గారు పారిశుద్ధ్య కార్మికులకు, పేదవారికి చీరల పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నూతనంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న పొట్ట నరేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జనవరి 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం పూర్వ ఉమ్మడి డివిజన్ 106 లో పార్టీ బలోపేతానికి లక్ష్యం తో ముందుకు వెళ్లేందుకు నిర్ణయం చేసుకున్నరు. నేడు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయినా రవి యాదవ్  మరియు నూతనంగా బి ఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్న పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రధానంగా పార్టీ శ్రేణుల్లో ప్రజల్లో కొన్ని అనుమానాలు వస్తున్న తరుణంలో ఈ సమావేశంలో వాటికీ ఇక నుంచి చరణగీతం పాడాలని నిర్ణయించుకున్న ఇరువురి నాయకులు. ఇక నుంచి బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యం మే ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు అదేవిధంగా, పాత శైరిలింగంపల్లి పరిధిలో ఉన్న 106 డివిజన్ ఇకనుంచి మూడు డివిజన్లుగా మారుతున్న సందర్భంగా మూడు డివిజన్లో గులాబీ జెండా ఎగరడమే ప్రధాన లక్ష్యంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్న ఇరువురు నాయకులు, ఇకనుండి ఎలాంటి దుష్ట ప్రచారం లేకుండా మనమందరం కలిసికట్టుగా నడవాలని నిర్ణయించుకున్నాం. ఈ కార్యక్రమంలో 106 పూర్వ ఉమ్మడి డివిజన్ కు చెందిన సీనియర్ నాయకులు కే ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్, సురేందర్ యాదవ్, అనిల్, శ్రీశైలం , సాయి, రవి, త్వరలో నూతనంగా బి ఆర్ ఎస్ పార్టీ లో జాయిన్ కాబోతున్న మాజీ వార్డ్ మెంబర్ యంకృష్ణ యాదవ్  సత్యనారాయణ యాదవ్  నిజాంద్దీన్ మరియు యువత తో పాటు తదితరులు పాల్గొన్నారు..





# శ్రీనిధి స్కూల్ ఆఫ్ఎక్స లెన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బంగారు పతకాలు




శేరిలింగంపల్లి, జనవరి 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కొండాపూర్ శ్రీ రామ్ నగర్ బ్రాంచి కి చెందిన శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో జరిగిన ఎస్.ఓ.ఎఫ్ ఐ.ఈ.ఓ పరీక్షలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో భాగంగా వారు బంగారు పతకాలను పొందారు. దీక్షత కొమెరా,అద్వైత్ శ్రీయాన్ పప్పు, స్కంద భార్గవ్ చాటకొండ, వాణిశ్రీ నంద, అనిక చౌరాసియా, సి.హెచ్. ఆయాన్ష్, తేజల్ గుజ్జారి, సాన్వి శ్వేతాబ్, సాయి సాత్విక్ దంగేటి, వైష్ణవి గ్రంధి, చేతన్ ప్రజ్వల్, శ్రీరామ్ రెడ్డి గోలి, ఈ విద్యార్థులు బంగారు పథకాలు పొందినందుకు పాఠశాల యాజమాన్యం పాఠశాల ప్రిన్సిపల్ సుధా విద్యార్థిని,విద్యార్థులు మెరిట్ లో సాధించిన బంగారు పతకాల పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఇలాగే ఇంకా అందరూ విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి వారి ప్రతిభను చాటాలని వారిని వెన్ను తట్టిప్రోత్సహించారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..**



మాడ్గుల జనవరి 06(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో  ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు ఈ నెల 10 న సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,టీపీసీసీ కార్యదర్శి మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి లు పాల్గొంటారని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో గెలుపొందిన సర్పంచులు, సర్పంచుల విజయానికి కృషిచేసిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ  సమావేశంలో మాడ్గుల సర్పంచ్ ముందేంటి రజిత దేవయ్య గౌడ్, ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులుహనూదిని కొండల్ రెడ్డి, కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించిన సర్పంచ్

**-విద్యార్థులకు అండగా సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, జనవరి 6 (నిజం చెపుతాం) –: ఇబ్రహీంపట్నం పరిధిలోని కర్ణంగూడ  గ్రామంలో స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు మరియు పెద్దలకు సరైన సమయాలలో బస్సు సౌకర్యం లేనందువలన విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు విద్యార్థులు, కర్ణంగూడ  గ్రామ ప్రజలు ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సర్పంచ్ గారు ఈ విషయాన్ని వెంటనే స్పందించి విద్యార్థులతో, గ్రామ ప్రజలతో కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ గారిని కలిసి వారితో ఈ విషయంగురించి మాట్లాడి చర్చించడం జరిగింది. డిపో మేనేజర్ గారు ఈ విషయంపై సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగింది.

# అడవులు ఖాళీ ఇటుకబట్టీలు ఫుల్!






**- అటవీ అధికారుల అండతోనేనా అక్రమ కలప రవాణా?**
**- అశ్వాపురంలో బహిరంగ రహస్యం**
**- చట్టం నిద్రలో కలప దందా జోరులో!**
**- ఇటుకబట్టీల వెనుక పెద్ద సిండికేట్**
**- ఈ పుష్పకాలంలో వ్యాపార సిండికేట్‌ను ఆపేదెవరు?**
**- రాస్తారా రాసుకోండి ఇది కొత్తేమీ కాదు!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అశ్వాపురం జనవరి 06 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో ఇటుకబట్టీల వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతోంది. నిబంధనలకు విరుద్ధంగా అటవీ ప్రాంతాల నుంచి అక్రమంగా తరలిస్తున్న కలపే ఈ ఇటుకబట్టీలకు ప్రధాన ఇంధనంగా మారిందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వ్యాపారం వెనుక బలమైన సిండికేట్ పనిచేస్తోందన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.అడవుల్ని దోచుకుంటూ ఇటుకబట్టీలను నడిపించడం, రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్ర వాహనాల ద్వారా కలపను తరలించడం ఇక్కడ సాధారణ విషయంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అటవీ సంపద నశిస్తూ ఉన్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలో కొనసాగుతున్న ఇటుకబట్టీల వ్యాపారానికి ఒక అటవీ శాఖ అధికారి పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ సంరక్షకుడిగా వ్యవహరిస్తున్నాడా? అంటే అవుననే సమాధానాలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. తనిఖీలు పేరుకే జరుగుతున్నాయా? అక్రమ కలప తరలింపుపై ఎందుకు కఠిన చర్యలు కనిపించడం లేదు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పుష్పకాలం పేరుతో ఇటుక ఉత్పత్తి జోరుగా సాగుతున్న ఈ సమయంలో, అడవులు ఖాళీ అవుతున్నా పాలక యంత్రాంగం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోంది? ఈ వ్యాపార సిండికేట్‌కు అడ్డుకట్ట వేసే వారు ఎవరూ లేరా? అన్న సందేహాలు ప్రజలను కలవరపెడుతున్నాయి.అటవీ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయా? అక్రమ కలపతో ఇటుకలు తయారవుతూ, అడవులు బూడిదవుతున్నా, అధికారుల మౌనం వెనుక కారణం ఏమిటి? అన్నది ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అశ్వాపురం మండలంలో జరుగుతున్న అక్రమ కలప తరలింపు, ఇటుకబట్టీల వ్యాపారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ అక్రమ ఆట ఇక ఆగదని, అడవుల నాశనం మరింత వేగం పుంజుకుంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**- రెడ్డి సంక్షమ సమాఖ్య అధ్యక్షలు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జనవరి 06 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల రెడ్డి సంక్షమ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ డైరీ ని రెడ్డి సంక్షమ సమాఖ్య అధ్యక్షడు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షంచారు. త్వరలో మణుగూరు మండల కేంద్రంలో రెడ్డి సంక్షమ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షలు ముల్లంగి శివారెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, సిరపు గణేశ్ రెడ్డి,సామా శ్రీనివాసరెడ్డి



మరియు ఆలేటి అశోక్ రెడ్డి గాయం అవినాష్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి గ్యాస్ కొండారెడ్డి,కోటా రాము,బంకు శ్రీనివాస్ రెడ్డి ఆదిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి, రెడ్డెం శంకర్ రెడ్డి శ్యామల రామిరెడ్డి ( బిఎస్ఎన్ఎల్):, ఈశ్వర్ రెడ్డి, ఆవుల ప్రతాపరెడ్డి, యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, 06,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ ఆర్ టి సి డిపోలో డ్రైవర్ గా పని చేస్తున్న భూక్య సుధాకర్ గత నెల 14వ తేదీన తనయొక్క విధుల్లో ఉండగా, గూడూరు మండలం రాములు తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఐన ఎండీ. షారుక్, తండ్రి, ఖాసీం అనే వ్యక్తి తనయొక్క ఆటోను అజాగ్రత్తగా నడిపి ఆర్ టి సి డ్రైవర్ ఐన సుధాకర్ ను వెనుకనుండి ఢీకొట్టగా ఈ విషయమై అడిగినందుకు నిందితుడు ఇష్టంవచ్చినట్లు బూతులు తిట్టి, చేతులతో కొట్టి గాయపరచినాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై



టౌన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఎండీ. అలీం హుస్సేన్ విచారణ జరిపి ఈరోజు నిందితున్ని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ కస్టడీ కోసం రిమాండ్ తరలించినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, 06,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పూర్తి వివరాల పరిశీలన జరపాలని ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉ



ండరాదన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షత్రస్థాయిలో పరిశీలన జరపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవిన్యూ. అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిపిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మారినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, అజయ్, శ్యామ్, రాజమౌళి, బొమ్మ వెంకటేశ్వర్లు, ఫరీద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు

**- రేగొండఉమహదేవపూర్ మార్గంలో 10 బ్లాక్ స్పాట్స్ తనిఖీ.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 06: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మంగళవారం రేగొండ మండలం కొప్పుల క్రాస్ రోడ్ నుంచి మహదేవపూర్ జంక్షన్ వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించిన 10 బ్లాక్ స్పాట్స్‌ను సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల, ఐరాడ్ డీఆర్ఎం తదితరులు పాల్గొన్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలు, రహదారి లోపాలు, సైన్ బోర్డుల లేమి, మలుపులు, లైటింగ్ సమస్యలు తదితర అంశాలను క్షత్రస్థాయిలో పరిశీలించారు.ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని, అవసరమైన మరమ్మత్తులు, సైన్ బోర్డుల ఏర్పాటు, స్పీడ్ నియంత్రణ చర్యలు అమలు చేయాలని సంబంధిత శాఖలకు



సూచనలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఐరాడ్ డిఆర్ఎం లక్ష్మణ్ ఆర్ అండ్ బి డీఈ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు గోపా సేవలు అభినందనీయం

**-గోపా రాష్ట్ర ఉపాధ్యక్షలు, రామ్మోహన్ గౌడ్, జిల్లా అధ్యక్షలు కుర్ర శ్రీనివాస్**

తొర్రూరు జనవరి 06(నిజం చెప్పుతాం)తొర్రూరు గోపా ఆధ్వర్యంలో నిర్వహించే సేవలు అభినందనీయమని, అలాంటి సేవలను విస్తృత పరిచి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షలు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గోపా మండల శాఖ ఆధ్వర్యంలో గోపా డివిజన్ అధ్యక్షలు,వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్ గౌడ్ మరియు భాగ్యశ్రీ బోర్ వెల్స్ ప్రోప్రేటర్ దేశగాని కుమార్ గౌడ్ ల ఆర్థిక సహకారంతో రూపొందించబడిన నూతన సంవత్సర క్యాలెండర్ శ్రీఖఅబ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపా మండల అధ్యక్షలు రాయి పెల్లి యాకయ్య గౌడ్ అధ్యక్షతన స్థానిక వికాస్ హైస్కూల్ వెలికట్టే లో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి సమావేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తొరురూరు మండల గోపా అధ్యక్షలు రాయిపెల్లి యాకయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్మోహన్ గౌడ్,కుర్ర శ్రీనివాస్ గౌడ్ సంయుక్తంగా మాట్లాడుతూ అణగారిన వెనుకబడిన ప్రజల ఐక్యతకు కృషి చేయాలని,సామాజికంగా అభివృద్ధి దిశలో పయనించే విధంగా ప్రయత్నం చేయాలని,ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షంచారు.క్యాలెండర్ రూపకల్పనకు సహకరించిన రమేష్ గౌడ్,కుమార్ గౌడ్, అతిథులు రామ్మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ లను గోపా ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిమట్ల



శ్రీనివాస్ గౌడ్, నర్సింగం గౌడ్, జనగాం జిల్లా అధ్యక్షడు మేకపోతుల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్,బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గందసిరి కృష్ణ గౌడ్, కోశాధికారి చిరగాని రమేష్ గౌడ్, గౌడ సహకార పరపర సంఘం అధ్యక్షలు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బాలగాని నర్సయ్య గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్రామ్ నర్సయ్య గౌడ్ కోశాధికారి పనస ప్రవీణ్ గౌడ్, గౌడ ప్రతినిధులు చీకటి అశోక్ గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్, రావుల యాదగిరి గౌడ్, అనేపురం వెంకన్న గౌడ్, పెరుమాళ్ళ రమేష్ గౌడ్, పెరుమళ్ళ యాదగిరి గౌడ్,పులి ముత్తిలింగం ,మోడెం సోమ నర్సయ్య గౌడ్, గట్టు కమలాకర్ గౌడ్, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్ కొండం జనార్దన్ గౌడ్, కుంభం జగన్నాథం గౌడ్, తాళ్లపల్లి నాగయ్య గౌడ్, కుంభం మహేష్ గౌడ్, నగేష్ గౌడ్ రావుల సదానందం గౌడ్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, రావుల శోభన్ బాబు గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు ప్యానల్ లింక్ ప్రాజెక్టు, జి ఓ 98ను, వెంటనే రద్దు చేయాలని,

**- గార్ల మండలం మున్నేరు జలసాధన కమిటీ ఏర్పాటు,**

**- కన్వీనర్ గా, గంగావత్ లక్ష్మణ్ నాయక్,**

గార్ల, జనవరి 7, నిజం న్యూస్: - అనేక సంవత్సరాలుగా మున్నేరు ప్రాజెక్టు కావాలని రైతాంగం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి సాధించుకున్న,దానిని కాలయాపన చేసి, అట్టి మున్నేరు ప్రాజెక్టును రద్దు పరుస్తూ కావాలని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పాలేరు నుంచి సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లు తరలించుట కొరకు గార్ల మండలంలోని ఆకేరు, అలిగేరు, నీళ్లను మళ్లించుట కోసం మున్నేరు పాలేరు లింక్_నాల్ ప్రాజెక్టుని నిర్మాణం చేసి, ఏజెన్సీ మండలమైన గార్ల మండలాన్ని ఎడారిగా మార్చే జీవో 98 ను రద్దు పరచాలని జనవరి మంగళవారం గంగావత్ లక్ష్మణ్ నాయక్, అధ్యక్షతన వివిధ పార్టీ లు మరియు మండలంలోని పుర ప్రముఖులు, రైతులతో, మున్నేరు జలసాధన కమిటీ గార్ల మండలం, ఏర్పాటు చేయడమైనది.ఈ కమిటీకి కన్వీనర్ గా గంగావత్ లక్ష్మణ్ నాయక్ మరియు కో, కన్వీనర్స్ కందునూరి శ్రీనివాస్, కట్టబోయిన శ్రీనివాస్, గుగులోతు సక్రు నాయక్, కృష్ణారెడ్డి, విమల్ కుమార్ జైన్, అజ్మీర వెంకన్న, కోశాధికారిగా శీలంశెట్టి



రమేష్, మరియు గౌరవ సలహాదారులుగా, గౌని ఐలయ్య, లాయర్ విశ్వ, వజ్రం నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా, జడ సత్యనారాయణ, కే, ఈశ్వర్ లింగం, పానుగంటి రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా 27 మందితో కమిటీ ఏర్పాటు జరిగినది. పలు కమిటీ ఏర్పాటు చేసి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం కొరకు కృషి చేయాలని, వివో 98 రద్దు పరచాలని తీర్మానించారు. గార్ల మండలంలో సాగునీరు, త్రాగునీరు సౌకర్యం ఉండాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్తులో అనేక ఉద్యమాలు పోరాటాలు కమిటీ తరపున నిర్వహిస్తామని కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు..





**-తహశీల్దార్ నాగరాజు.**

బయ్యారం:జనవరి. 06.(నిజం చెపుతాం)మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు.మండలంలోని జగ్గు తండా పంచాయతీ పరిధిలో ఉన్న పాఖల వాగును బుధవారం పరిశీలించారు.ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినా అక్రమంగా ఇసుక తరలించినా కఠిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే తమకు ఎవరైన ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ఉపేందర్, సందీప్,రెవిన్యూ సిబ్బంది,జీపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల విస్తృత స్థాయి సమావేశం.



**- మున్సిపాలిటీ ఎన్నికలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి**

**- వార్డు ఇన్చార్జి ఈదురు ఐలయ్య**

తొర్రూర్ జనవరి06(నిజం చెప్పుతాం)తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం ఆరో వార్డు బంజారా నగర్( దుబ్బ తండ ) లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం భూక్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి 6వవార్డు అధ్యక్షలు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వార్డు ఇన్చార్జి ఈదురు ఐలయ్య, పాల్గొని మాట్లాడుతూ.. తొర్రూర్ మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని వారు కోరారు, తోరూర్ పట్టణంలో గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో చేసిన పనుల తప్ప ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పని మొదలు పెట్టలేదని ఇక ముందు కూడా వారు ఎలాంటి పనులు చేపట్టలేరని ఎద్దేవా చేశారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అధికారంలోకి వస్తుందని కావున కార్యకర్తలు అందరూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అరిపిరాల మాజీ సర్పంచ్ గద్దల బిక్షపతి,మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ, ధరావత్ అరుణ బాలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి రాయి శెట్టి ఉపేందర్, మంగళ పెల్లి నాగరాజు, ధరావత్ గణేష్, భూక్య శ్రీకాంత్,మంగళపల్లి సుధాకర్, మంగ్య, భూక్య ప్రియాంక, భూక్య సరోజ భూక్య సావిత్రి, భూక్య విజయ, భూక్య సుజాత, బుక్య పద్మ, భూక్య శ్రీలత, గిరిజన నాయకులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణాన్నిపూర్తి చేయండి. కాలనీవాసులు

జడ్చర్ల జనవరి 6, (నిజం చెపుతాం)జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డు సంజీవయ్య కాలాన్ని లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో డ్రైనేజ్ నిర్మాణం కొరకు గుంతను తవ్వి నెల రోజులుగా నిర్మాణం చేయకుండా వదిలివేయడంతో, అందులో నీరు చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని దీంతో రోగాలు వ్యాపించి ప్రమాదం ఉందని కాలానివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంత తీసిన మట్టి రోడ్డుపై వేయడం వల్ల పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కాలానిలోని ప్రజలకు ఇబ్బందికరంగా మారింది, మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# హాలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

**- జనవరి 18న ఖమ్మం లో జరిగే ఎజూఅ శతాబ్ది సభ జయప్రదానికై పోస్టర్ల ఆవిష్కరణ**
**- వేలాదిగా కదలిరండి ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి**
**- మండల కార్యదర్శిబందు మహేందర్**




తొర్రూరు జనవరి 06(నిజం చెప్పుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వందలాదిగా తొర్రూరు ప్రాంతం నుంచి కదలి రావాలని నేడు స్థానిక విశ్రాంతి భవనం తొర్రూర్ లో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు దీజీా పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేయులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్క పోతున్నామని హాలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వందలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, కే వీరన్న, ఎన్ వెంకన్న, ఏ బిక్షపతి, సంపత్, బి యాకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చైనీస్ మాశీజా నిషేధం ఉల్లంగిస్తే కఠిన చర్యలు




గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ వరంగల్ గీసుగొండ మండలం సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం కోర్టు ఆదేశాల మేరకు ప్రమాదకరమైన చైనీస్ మాంజా వినియోగం పూర్తిగా నిషేధమని గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. నైలాన్ గాజు పూతతో తయారైన ఈ మాశీజా ప్రజలకు పక్షులకు జంతువులకు ప్రాణాపాయం కలిగిస్తోందన్నారు. తయారీ అమ్మకం వినియోగం శిక్షర్హ నేరమని హెచ్చరించి సంక్రాంతి పండుగ సమయంలో పిల్లలకు కాటన్ దారం మాత్రమే ఉపయోగించాలని సూచించారు

## వెనిజుల అధ్యక్షుడి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం..

**- సిఐటియు, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ,**
**మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ ,డిమాండ్,.**



జడ్చర్ల జనవరి 6, (నిజం చెపుతాం) సిఐటియు జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు మంగళవారం నేతాజీ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ లు పాల్గొని మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురను ఆయన భార్య లిసియా ఫ్లోర్సును భేషరతుగా విడిచిపెట్టాలని , అమెరికా అగ్రరాజ్యమైన వెనుజాల మీద అర్ధరాత్రి దాడి చేసి వెనిజులా అధ్యక్షుడిని, అతని భార్యను అమెరికా అరెస్టు చేసి న్యూయార్క్ లో జైల్లో బంధించింది, దీన్ని సిఐటియు పూర్తిగా ఖండిస్తుంది వెనిజులాలో భారీ సంఖ్యలో ఖనిజ నిక్షపాలు చమురు నిల్వలు ఉన్నాయి అమెరికాకు ఏ దేశంలోనైనా అక్కడ నిక్షపాలు చమురు ఉంటే అమెరికాకు మింగుడు పడదు ఎప్పుడు స్వాధీనంచేసుకోవాలనుకుంటుంది, లాటిన్ అమెరికా దేశాలపై పూర్తి ఆధిపత్యాన్ని చలాయిస్తున్న అగ్రరాజ్యం అమెరికాకు ఏళ్ల తరబడి కొరకరానికి కొయ్యగా మారిన వాటిల్లో ఒకటి క్యూబ్ గా మరొకటి వెనిజులా 1999 నుంచి వెనిజులాలోసైద్యాధికంగా తనకు ఏమాత్రం నచ్చని ప్రభుత్వాలు అక్కడ కొలువు తీరడాన్ని అమెరికా సహించలేక పోతుంది వాటిని కూల్చడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది తీవ్రమైన ఆంక్షలు విధించడంతో ఆర్థికంగా కృంగిపోయినప్పటికీ దేశాన్ని అమెరికా తన దారికి తెచ్చుకోలేకపోయింది 1999లో వెనిజులాలో అధికారంలోకి రాకముందు వరకు ఆ దేశంలోని చమురు రంగంలో అమెరికా కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టాయి, వెనిజులా పాలకులు అమెరికా అనుకూల విధానాలను అనుసరించారు, వెనిజులా చమురు ఎగుమతులకు అగ్రరాజ్యం అతిపెద్ద విపనిగా ఉండేది. సామ్రాజ్యవాద సిద్ధాంతంతో కమ్యూనిస్టు పార్టీ పేదరిక నిర్మూలన నినాదంతో అధికారాన్ని చేజించుకున్న చావేజ్ దేశంలోని చమురు నిల్వలని జాతీయం చేశారు దీంతో ఈ రంగంలో అమెరికాకు తీవ్ర నష్టం వాటిల్లింది, అప్పటి నుంచి అమెరికాకు చిన్న దేశాల మీద పెత్తనం చెల్లాయిస్తూ ఉంటుంది దీన్ని ఐక్యరాజ్యసమితి జర్నర్ సెక్రటరీ ఆంటోనియా కూడా ఖండించారు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని పరిగణించరని అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ కమిటీ, అధ్యక్షురాలు ఇందిరమ్మ ఉపాధ్యక్షులు, శివ లీల యాదమ్మ, ఎస్ యాదయ్య సహాయ కార్యదర్శి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, కోశాధికారి విద్యాసాగర్,, స్వరూప,నరసింహ,, కళమ్మ, గిద్ద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యహ్న భోజన కార్మికులకు 15,000 రూ. గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి..

**- ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్ ల డిమాండ్**
**- ప్రభుత్వమే నిత్యవసర వస్తువులు,గ్యాస్,కోడిగుడ్లు సప్లై చేయాలి..**



రామగుండం జనవరి 6, (నిజం న్యూస్)ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో.. మంగళవారం రోజున, స్థానిక మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎంఈఓ జింక మల్లేష్ నీ కలిసి,రామగుండం మండలంలోని ప్రభుత పాఠశాలలో మధ్యాహ్న బోజన వంట కార్మికులుగా పని చేస్తున్నా కార్మికులా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా..ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ,కార్మికులకు ప్రతి నెలా 15,000 వేలా రూ.ల గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని వారు రేవంత్ రెడ్డి సర్కార్ ను డిమాండ్ చేశారు.కార్మికులు ప్రభుత్వానికి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని కనీసం అబిల్లు లు కూడా చెల్లించ కుంటే కార్మికుల పరిస్థితి ఏంటిదని,ఎలా కుటుంబాలతో బ్రతుకుతారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కనీసం కోడిగుడ్లకు పెట్టినా బిల్లులు కూడా కొన్ని నెలలుగా చెల్లించకుంటే కార్మికులకు ద్రివరని..వెంటనే రేవంత్ సర్కార్ అధికారంలోకి రాక ముందు ఎన్నికలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ బడులలో పిల్లలకు వంట చేస్తున్న కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.మధ్యాహ్న భోజన కార్మికులు వంట చేస్తున్న వారికి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నా.. కార్మికులను వారి బాధలను అర్థం చేకొని వారికి తక్షణమే గౌరవ వేతనం 15,000 రూ.కు పెంచాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులు చాలా ఇబ్బంది పడుతూ..అప్పులు చేస్తూ వంట చేస్తున్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకు మెస్ ఛార్జీలు పెంచి ఇవ్వాలి.తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను బిల్లులను విడుదల చేయాలని,నిత్యవసర వస్తువులు మరియు కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని కట్టెల పొయ్యి మీద వంటలు చేయడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు.తక్షణమే అందరికి గ్యాస్ మంజూరి చేయాలి.కార్మికులు వంట చేస్తున్న సమయంలో గాయాల పాలు కావడం చాలామంది కార్మికులు హాస్పిటల్ పాలు అయి ఆర్థికంగా నష్టాల పాలు కావడం,కొందరి కార్మికులు వారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి వచ్చారని ఇంత జరిగిన కార్మికుల సేవను ప్రభుత్వం గుర్తించక పోవడం చాలా బాధాకరం వారు అన్నారు.కాబట్టి కార్మికులందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించాలని లేదంటే దశల వారి ఉద్యమాలతో పాటు,సమ్మె చేసే అవకాశం కల్పించవద్దని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్ర శేఖర్ లు అధికారులను రేవంత్ రెడ్డి సర్కార్ ను కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో..మతినా, మూర్నాలిన్,లక్ష్మ, తిరుమల,ఉషాకోయిలా రసాజ్ఞా,పద్మ,తదితరులు పాలుగోన్నారు.

## .కుల మతాలకు అతీతంగా స్వాములకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం సోదరులు శివ స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం యువకులు

.



జడ్చర్ల జనవరి6, (నిజం చెపుతాం)మండల కేంద్రంలో మూడో వార్డు రాజీవ్ నగర్ కాలనీలో హనుమాన్ టెంపుల్ శివ స్వాములకు ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం చేశారు. .. కుల మతాలకు అతీతంగా శివదీక్ష స్వాములకు అన్నదానం నిర్వహించిన ముస్లిం సోదరులను పలువురు అభినందిస్తున్నారు.

## పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పోరుబాట..



జడ్చర్ల జనవరి 6, (నిజం చెపుతాం)జూరాల ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రులు డా.సి.లక్ష్మరెడ్డి గారు,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ గార్లు,ఎమ్మెల్యే విజయుడు గారు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే లు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డి,అంజయ్య యాదవ్ గార్లు ,గద్వాల బీఆర్ఎస్ ఇన్ ఛార్జ్ హనుమంతు నాయుడు తదితర నేతలు..మాజీ మంత్రి డా.సి.లక్ష్మరెడ్డి కామెంట్స్ కాంగ్రెస్ ప్రభుత్వం జూరాల నుండి శ్రీశైలంకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను ఎందుకు మార్చారు అంటున్నారు..ఎందుకు మార్చినమో ప్రజలకు చెప్పినం..జూరాలను 19 టిఎంసి ల నుండి 11 కి తగ్గించి 9 కి కాంగ్రెస్ కట్టింది జూరాల ప్రాజెక్టు లో నీటి నిల్వ తక్కువగా ఉంటుంది.
జూరాల వద్ద పాలమూరు రంగారెడ్డి చేపడితే ఎక్కువ ముంపు ఉండేది..ఆనాడు ఇంజినీర్ లతో ఆలోచించి ప్రాజెక్ట్ సోర్స్ మార్చినం.
డెబ్బై టీఎంసీ ల నీళ్ళు జూరాల నుండి ఎలా తీసుకుళతాం..
దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికి ప్రాజెక్ట్ సందర్శన చేపట్టాం..
శ్రీశైలం వద్ద ఫిబ్రవరి,మార్చి వరకు నీటిని ఎత్తిపోయచ్చు..
కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు..
కొడంగల్ ఎత్తిపోతల పథకం వృధా..ప్రజాధనం వృధా అవుతుంది..
ఇప్పటికే మక్తల్ లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.
ఐదు వేల కోట్లు ఖర్చు పెడితే పాలమూరు ప్రాజెక్టు కింద నీళ్లు ఇవ్వొచ్చు..కేసీఆర్ గొప్పగా ప్రాజెక్ట్ డిజైన్చేశారు..మంత్రి,ముఖ్యమంత్రి ఇద్దరు అవగాహన లేకుండా ఉన్నారు..జిల్లా నుండి ముఖ్యమంత్రి ఉన్నా ఉపయోగం లేదు..కాంగ్రెస్ మంత్రులు ప్రాజెక్టు ల మీద దుష్ప్రచారం చేస్తున్నారు..
బీఆర్ఎస్ అధికారంలోకి వస్తె ఆరు నెలల్లోపే పాలమూరు రంగారెడ్డి నుండి మేము నీళ్ళు ఇస్తుండే..
సీఎం,ఇరిగేషన్ మంత్రి డైలాగ్ లు కొట్టుడు కాదు ప్రాజెక్టు పూర్తి చేయాలి..ప్రాజెక్టు పూర్తి చేయకపోతే జిల్లా ప్రజల తరుపున పెద్దఎత్తున ఉద్యమం చేపడతాం.. అని బి ఆర్ ఎస్ నాయకులు తెలియజేశారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి 05 రోజుల జైలు శిక్ష

**- ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు**




రామగుండం జనవరి 6, (నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..డ్రంక్ ఒ డ్రైవ్ లో దొరికిన 13 మందిని,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా,12 గురికి 28,000 రూపాయల జరిమానా విధించారు.ఒక వ్యక్తి కి,రెండవసారి పట్టు బడగా..05 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

## ట్రాఫిక్ రూల్స్,భద్రతపై అవగాహన సదస్సు




రామగుండం జనవరి 6, (నిజం న్యూస్) ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావుజాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా..స్థానిక అశోక్ నగర్ లో గల అన్ గవర్నమెంట్ జిల్లా పరిషత్ స్కూల్ నందు అవగాహన సదస్సుట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..స్థానిక అశోక్ నగర్ లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడం జరిగింది.పిల్లలు వారి తల్లిదండ్రులకు టూ వీలర్ తీసేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని మరియు వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని ట్రాఫిక్ సిగ్నలను పాటించాలని పిల్లలకు సిఐ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై జి.హరిశేఖర్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని,వారికి ట్రాఫిక్ పై అవగాహన కల్పించడం జరిగింది.




## గొర్రెలమంద పై కుక్కల దాడి, 8గొర్రెలు మృతి.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 06: గణపురం మండలం లక్ష్మరెడ్డి పల్లిలో విధి కుక్కలు విరంగం సృష్టించాయి. గొర్రెల మందపై దాడిచేసి ఎనిమిది గొర్రెలను విచక్షణ రహితంగా కొరికి చంపేశాయి. గ్రామానికి చెందిన మొగిలి రాజయ్య ఇంటి ఆవరణలోని జాలిని పీకేసి పాకలో ఉన్న గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపేశాయని వాటి విలువ రూ 50 వేలు ఉంటుందని, బాధితుడు తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ వీరమల్ల.సంపత్ రెడ్డి బాధితుని కుటుంబానికి ఓదార్చి వారికి న్యాయ జరిగే విధంగా చూస్తానని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ అన్నారు. కోతుల బెడదా,మళ్ళీ కుక్కల బెడదా మొదలయిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.



# రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్దుతా

**- అసంపూర్తిగా ఉన్న కొత్త ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి చేయాలి**
**- క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభించాలి**
**- ప్రభుత్వాన్ని కోరిన రామగుండం శాసనసభ్యులు**




రామగుండం జనవరి 6,( నిజం న్యూస్)రామగుండం కార్మిక క్షేత్రంలో ప్రజల అవసరం కోసం పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదని, ఇందుకోసం మరిన్ని నిధులు కేటాయించాలని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అసెంబ్లీ సమావేశాలలో స్పష్టం చేశారు. 3 లక్షల జనాభా ఉన్న కోల్ బెల్టు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సరిపోవడం లేదని పేర్కొన్నారు.అయితే 140 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రిని పూర్తి చేయాలని కోరారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిని పూర్తిచేస్తే ప్రజలకు వైద్య అవసరాలు తీర్చినట్లు అవుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఇక్కడున్న ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం 2వేల వరకు ఆవుట్ పేషెంట్లు వస్తూ ఉంటారని, వారికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.20 కోట్లతో నిర్మించిన క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభించాలని సీ.ఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులను ఎమ్మెల్యే కోరారు.పారిశ్రామిక ప్రాంతంలో అధికంగా కాలుష్యం వల్ల గుండెపోటు మరణాలు ఎక్కువవుతున్నాయని,వాటిని నివారించేందుకు అధునాతన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే సింగరేణి సంస్థ,ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమ సంబంధించిన సి ఎస్ ఆర్ నిధులతో ఆసుపత్రులను మరింతగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అయితే గతంలో సింగరేణికి సంబంధించిన 500 కోట్ల నిధులతో మెడికల్ కాలేజీని నిర్మించగా ప్రస్తుతం అందులో మరిన్ని సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరారు.ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్ది, పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

# హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసిన వాహనదారులకు రోజా పుష్పం ఇచ్చిన వేలేరు ఎస్ఐ. సురేష్



వేలేరు జనవరి 6(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో మంగళవారం రోజున రోడ్ సేఫ్టీ నేల మాసంలొ భాగంగా వేలేరు మండలం ఎస్ఐ సురేష్ వేలేరు పోలీస్ స్టేషన్ వేలేరు గ్రామంలొ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసే వాహనదారుల అందరికి ఈ రోజు ఒక రోజా పువ్వు ఇచ్చి, టూ వీలర్ డ్రైవింగ్ చేసే వారికి కచ్చితంగా హెల్మెట్ తప్పకుండ ధరించాలని,అంతే కాక హెల్మెట్తో కొంత ప్రాణాన్ని రక్షించుకోవచ్చని ప్రాణం ఖరీదు కన్నా, హెల్మెట్ ఖరీదు ఎక్కువేమి కాదని ఎస్ఐ సురేష్ చెప్పడం జరిగింది.

# ఆదర్శనగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ గద్దె బాబు



వరంగల్ జనవరి 6 (నిజం న్యూస్ ) కిలా వరంగల్ మండల్ 17వ డివిజన్ పరిధి ఆదర్శనగర్ లో పర్యటించిన కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ ఆదర్శనగర్ లో కాలనీ లో పర్యటించి పలు సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు గాని డ్రైనేజీలు కానీ వెయవలసిన గల్లీలను పరిశీలించారు. త్వరలోనే సిసి రోడ్లు గాని డ్రైనేజీ గాని పనులు మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీసీ అధ్యక్షులు గోపగాని శంకర్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మకాయల రాజు ప్రధాన కార్యదర్శి షేక్ మాషిక్ ఎండి గఫూర్ వద్దే రవీందర్ ఎండి అబ్దుల్ రహమత్ ఎస్కె. హలీం యాకోబు ఆదర్శ నగర యువకులు తదితరులు పాల్గొన్నారు


# కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు..

**ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..**




రామగుండం జనవరి 6,( నిజం న్యూస్)గోదావరిఖని,స్థానిక మార్కండేయ కాలనీలో గల కాకతీయ జూనియర్ కాలేజ్ లో.. విద్యార్థులకు ట్రాఫిక్ పై తల్లిదండ్రులకు టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ మరియు వాహనానికి సంబంధించిన సర్టిఫిట్లు మరియు ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ ను మరియు తాగి .బండి నడపద్దు అని,సెల్ ఫోను మాట్లాడుతూ,బండి నడపద్దు అని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చెప్పాలని సిఐ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈ.ఉపేందర్ మరియు ఎస్సై జి.హరి శేఖర్ మరియు కళాశాల సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వైభవంగా వేణుగోపాల స్వామీ గుడిలో అమ్మవార్లకు ఒడి బియ్యం, చీర,సారే సమర్పణ



వేములవాడ,జనవరి 06,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం రోజున గోదాదేవి అమ్మవార్ల కళ్యాణంలో భాగంగా రుక్మిణి,సత్యభామ మరియు గోదాదేవి అమ్మవార్లకు చీర సారె మరియు ఒడి బియ్యం సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు చీర సారె ఒడిబియ్యం సమర్పించారు.

# డి డి ఏం జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీ





ఇల్లంతకుంట జనవరి 6(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలం లోప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ఎం ఎచ్ ఎన్ ప్రోగ్రామ్ అధికారి శ్రీ. నాగేంద్ర బాబు మరియు డి డి ఏం శ్రీ.కార్తీక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు, ఎన్ సి డి కార్యక్రమము టీబీ వంటి కార్యక్రమాలలో లో పెర్ఫార్మెన్స్ ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర ఆశ కార్యకర్తలు, ఎ ఎన్ ఏం,మరియు ఎం ఎల్ ఎచ్ పి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ప్రగతి సాధించనీ వారికి మెమో, షో కాస్ నోటీస్ లు జారీ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్.జీవన జ్యోతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాత్రాజుపల్లిలో ఈరోజు మాక్ ఎలక్షన్ నిర్వహించడం జరిగింది



నిజాం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 6 మంగళవారం ప్రధానోపాధ్యాయులు శ్రీ .వై. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా విద్యార్థులు ఓటు వినియోగించుకొనేల ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో విద్యార్థులు మంచి నాయకులుగా ఎదగడంలో ఈ ఎలక్షన్స్ ఎంతో బాగా తోడ్పడతాయని, అలాగే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవడం ద్వారా ఒక మంచి పరిపాలన అందించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎలక్షన్ ప్రాసెస్ ఎలా ఉంటుందో ఈ ఎలక్షన్స్ ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభూతి పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో శ్రీమతి బి. మాధవిలత (స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం )పోలింగ్ నిర్వహణలో విద్యార్థులకు తగు శిక్షణను ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులు శ్రీమతి సి.హెచ్. జీవనజ్యోతి, ఎం. సదయ్య, ఎల్. కిరణ్ కుమార్, టి. సత్యనారాయణ, ఆర్. మల్లేష్, బి. శ్రీనివాస్, ఎల్. రవి పోలింగ్ నిర్వహణలో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఈ ఎలక్షన్స్ విజయవంతంగా నిర్వహించడంలో తోడ్పాటు అందించడం జరిగింది.

# స్వీపర్ ఉద్యోగం కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ
జనవరి 6, మంగళవారం ఇందుమూలముగా
తెలియజేయునది ఏమనగా జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల ఆదేశాల మేరకు కేజీబీవీ మర్రిపల్లి వేములవాడ రూరల్ మండలంలో అర్హులైన మహిళ అభ్యర్థులచే స్వీపర్ ఉద్యోగం కొరకు దరఖాస్తులను ఆహ్వానించుచున్నాము. ఇట్టి దరఖాస్తులను అర్హత గల మహిళ అభ్యర్థులు తేది: 09 -01 - 2026 సాయంత్రం ఐదు గంటల లోపు మండల విద్యాధికారి కార్యాలయం వేములవాడ రూరల్ లో సమర్పించగలరు.
దరఖాస్తు చేయడానికి సమర్పించవలసిన సర్టిఫికెట్స్ ఏడవ తరగతి మెమో, క్యాస్ట్, ఆధార్, లోకల్ కాండిడేట్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు సమర్పించగలరు.
సూచన :- స్థానిక మహిళ అభ్యర్థులు అర్హులు.
మండల విద్యాధికారి రా.కిషన్ వేములవాడ రూరల్

# డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



ఇల్లంతకుంట జనవరి 6(నిజం చెపుతాం)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో డిడిఎఫ్ డైరీ క్యాలెండర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలో ప్రధానోపాధ్యాయురాలు రాణి డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డి ఎ లను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో .ఉపాధ్యాయులు శ్రీను,ఆనంద్,శ్రీనివాస్,సురేష్,సంజీవ్ శ్రవణ్ పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్న రామారావు పల్లి అరె క్షత్రియ సంఘ సభ్యులు



చందుర్తి జనవరి 6(నిజం న్యూస్):చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామంలో అరే క్షత్రియ కుల సంఘస్తులు మంగళవారం రోజున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గుండెకర్ల నాగేశం, ఉపాధ్యక్షులుగా మొైడి మల్లేశం, కార్యదర్శిగా శివుని నాగరాజు, కోశాధికారిగా భూతల తిరుపతి, క్యాషియర్ ఎంద్రాల శ్రీనివాస్ ను నియమించుకున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షులు గుండెకార్ల నాగేశం మాట్లాడుతూ గ్రామ అరే క్షత్రియ సంఘాన్ని మరియు సంఘ సభ్యులను ప్రతి కార్యక్రమంలో అందరిని కలుపుకొని పోతనని, సంఘంలో వున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని, పగలు, ప్రతికారాలు లేకుండా సంఘ సభ్యులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడిజె దశరథం, వడిజె జలందర్, వడిజె తిరుపతి, వడిజె విద్యాసాగర్, భూతల తిరుపతి, భూతల శ్రీనివాస్, శివుని కుమార్, శివుని నాగరాజు, శివుని శేఖర్, మొకేడి బాపు రావు, మొకేడి మల్లేశం, మొకేడి చిన్న మల్లేశం, మొకేడి మధు, ఎంద్రాల రాజయ్య, ఎంద్రాల శ్రీనివాస్, కందారపు రాములు, కందారపు రాజిరెడ్డి, గుండెకర్ల రాములు, గుండెకర్ల పెద్ద నాగేశం, గొజ్జిగారి గంగయ్య, గొజ్జిగారి సంజీవ్, లొల్లటి రఘుపతి, లొల్లటి పెద్ద రాములు, లొల్లటి చిన్న రాములు, లొల్లటి సత్తయ్య, వడిజె నర్సింగం, గుండెకర్ల రజినీకాంత్, వర్రిలి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలే స్ఫూర్తి - ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు ఘన సన్మానం-అభినందనలు**
**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత : వి.నరేందర్ రెడ్డి**
**సామాజిక సేవలకు పెద్దపీట - ట్రస్ట్ కు గుర్తింపు హర్షణీయం**



లిమై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు : డాక్టర్ మధు మహేష్ వేములవాడ నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 6 మంగళవారంరాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలను గుర్తించిన వి.ఎన్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు (తెలంగాణఉమహారాష్ట్ర) అధినేత వి. నరేందర్ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ ను మంగళవారం కరీంనగర్, కొత్తపల్లి ఈ-టెక్నో స్కూల్లో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కరోనా విపత్కర పరిస్థితుల్లో సామాజిక స్పృహతో దాతల సహకారంతో ప్రారంభించిన అన్నదాన సేవలు నేటి వరకు నిర్విఘ్నంగా కొనసాగడం ప్రశంసనీయమనిఅపత్తులో అవసరం ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడం, పలు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయ మని పేర్కొన్నారు. ఇలాంటి సేవా భావన మరింత విస్తరించాలని, భవిష్యత్తు లోనూ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, తమ సేవలకు గుర్తింపు లభించడం సంతోషకరమని తెలిపారు. దాతల సహకారం స్వచ్ఛంద సేవకుల అంకిత భావంతోనే ట్రస్టు కార్యక్రమాలు విజయ వంతంగా కొనసాగుతున్నా యని చెప్పారు. భవిష్యత్తు లోనూ అన్నదానంతో పాటు అవసరమైనవారికి సహాయం అందిస్తూ, సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు పీ.వీ.మాధవరాజు పాల్గొన్నారు.ఇ

# రేవంత్ రెడ్డిని భార్య గీతమ్మ కట్టేయాలి: కేటీఆర్

వరంగల్ జిల్లా జనగామలో సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్... అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి దిగజారారని, ఆయన పరిస్థితి పిచ్చి పట్టినట్లు ఉందని సెటైర్లు వేశారు. రేవంత్ భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలి, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని అన్నారు.సీఎం రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు గోదావరిపై ఉందో, కృష్ణా నదిపై ఉందో...

## క్రీడాకారులకు క్రిట్ కిట్ పంపిణీ చేసిన నర్సాపురం- సర్పంచ్ శిరీష నాగరాజు



రాజపేట,జనవరి 6(నిజంచెపుతాం) మండలంలోని నర్సాపురం గ్రామ సర్పంచ్ ఎమ్మా శిరీష నాగరాజు తమ సొంత నిధులతో మంగళవారం గ్రామానికి చెందిన యువకులకు క్రిట్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు, క్రీడలు మానసి ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించిన సర్పంచ్ శిరీష నాగరాజు కు యువకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## గుట్ట డిపోకు ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలి

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట,జనవరి6(నిజంచెపుతాం)మహాలక్ష్మ పథకం ద్వారా ఆర్టీసీకి మంచి డిమాండ్ వచ్చిందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం అసెంబ్లీ లో మాట్లాడుతూ.గ్రామాల్లో సరిపోను బస్సులను ఏర్పటు చేయాలన్నారు,ఉమ్మడి జిల్లాలోని యాదగిరిగుట్ట డిపో పెద్దది కావడంతో ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలని కోరారు. గ్రామాల్లో పాఠశాలలకు సెలవులు వచ్చిన సమయంలో బస్సులు నడవటం లేదు, పాఠశాలకు సెలవులు ఉన్నప్పుడు కూడా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. మహాలక్ష్మ పథకంలో ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు ఏర్పాటు చేయడం వల్ల,ఆర్టీసీ కి మంచి డిమాండ్ ఉందన్నారు. మహిళలు అన్ని సమయంలో ఆర్టీసీబస్సు సేవలను వినియోగించుకుంటున్నారని,కావున యాదగిరిగుట్ట డిపోకు ఎలక్ట్రికల్ బస్సులను అందజేయాలని కోరారు.తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వెళ్లే బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మ పథకం వర్తిచటం లేదని దీని ద్వార నెలకు వచ్చే ఆలయ ఆదాయంలో డిపోకు ఎక్కువ కట్టవలసి వస్తుందని, కొండపైకి వెళ్లే బస్సులో మహిళలకు కూడా మహాలక్ష్మ పథకం వర్తించే లాగా చూడాలన్నారు..ప్రతి గ్రామానికి నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను పునరుద్ధరించాలని కోరారు.గత పది ఏళ్లలో ఆర్టీసీ ధర్నాలు చేసి ఎంతో మంది చనిపోయారు..మన ప్రజాపాలన ప్రభుత్వంలో మహాలక్ష్మ పథకం ద్వారా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి పరిరక్షంచి ఆదుకున్నామన్నారు.

## హెల్త్ క్యాంపును పర్యవేక్షంచిన బిజెపి జనసేన నాయకులు...





ఆదోని జనవరి 06 (నిజం న్యూస్) మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు శంకర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో పట్టణ పేదరిక నిర్మూలన మరియు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సఖి సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మెప్మా పిడి శ్రీనివాసులతో కలిసి 35వ మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ,జనసేన సీనియర్ నాయకుడు పులిరాజు పర్యవేక్షణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ,జనసేన నాయకులు పులిరాజు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాల మహిళల ఆరోగ్యాలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సఖి సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా మంచి కార్యక్రమమని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిలతో పాటుగా 35సంవత్సరాలు పైబడిన మహిళలంతా ఉపయోగించుకోవాలనిసూచించారు.ఎందుకంటే మహిళలకు సంబంధించిన పదహారు రకాల రోగాలకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా 5లక్షల రూపాయల వరకు కేటాయించి మెరుగైన చికిత్సలు అంద చేయడం జరిగుతుందని, ఇది పేద బడుగు బలహీన వర్గాల మహిళలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా సాధికారతను తెలియచేస్తున్నదని లలితమ్మ, పులిరాజు తెలిపారు.ఇంత గొప్ప కార్యక్రమాన్ని వ్యహ రచన చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో బిజెపి మహిళా నాయకురాళ్ళు బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలు వినీతాగుప్త , సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలు ఉషారాణి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పిఎస్ జయరామ్, వెంకటేష్ మెప్మా ఇంచార్జీ వీరారెడ్డి,మెప్మా టిఎల్ ఎఫ్ ఆర్పీలు సుశీలమ్మ,లీలావతమ్మ మరియు పెద్ద ఎత్తున ఆర్పీలు, మహిళలు పాల్గొనడం జరిగింది..

## గంగవరం హైస్కూల్ కి మొబైల్ సౌండ్ సిస్టం బహుకరణ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (. గంగవరం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. జనవరి 6..నిజం చెపుతాం న్యూస్..గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు పొడగట్లపల్లి వెంకటేశ్వరరావు ఆహుజా కంపెనీకి చెందిన రూ.20,000/- విలువైన మొబైల్ సౌండ్ సిస్టాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన పాఠశాలకు తన వంతు బహుమానంగా సౌండ్ సిస్టం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరజాల వెంకట సుబ్రమణ్యం మాట్లాడుతూ.... అసెంబ్లీ నిర్వహణకు వివిధ సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఈ సౌండ్ సిస్టం ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులు వెంకటేశ్వరరావు కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాసు, ఏడుకొండలు, శ్రీధర్, సుమతి, రాఘవ కుమారి, రామలక్ష్మ, పోతురాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా రూ.37.60 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం

**- పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ**




బిక్కవోలు, జనవరి 06(నిజం చెపుతాం దినపత్రిక)తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం,బలభద్రపురం గ్రామంలో రూ.37.60 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాజమండ్రిఎంపీ పురందేశ్వరి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో రూ.37.60 లక్షలతో నిర్మించిన 7 సీసీ రోడ్లను రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధితో గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని నాయకులు తెలిపారు.అలాగే సబ్సిడీ ద్వారా రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు గోశాల షెడ్‌లను కూడా ప్రారంభించారు. పశుసంవర్ధకానికి ఈ గోశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.తదుపరి మీ భూమిఉమీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యేలు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌బుక్స్‌ను రైతులకు అందజేశారు.భూమి హక్కులు స్పష్టంగా ఉండడం రైతులకు భద్రతను కల్పిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, బిక్కవోలు మండల కూటమి నాయకులు, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ప్రాణం పోసింది సీఎం చంద్రబాబే-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. జనవరి 6.. నిజం చెపుతాం న్యూస్...భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ఉత్తరాంధ్ర కు విశ్వఖ్యాతి దక్కనుందని, ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో కర్త, కర్మ, క్రియాగా సీఎం చంద్రబాబు నాయుడే చేసారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విషయం జగన్ పాలనలో మరుగున పడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శరవేగంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పూర్తయ్యే దశకు చేరిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నిర్ణయాత్మక నిర్ణయాలుతో ఎయిర్ పోర్ట్ కు 2014-19 మధ్య శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అంతర్జాతీయ అభివృద్ధి పటంపై నిలపాలన్న సంకల్పంతో భోగాపురం విమానాశ్రయాన్ని రూపకల్పన చేసి భూసేకరణ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, పెట్టుబడుల సమీకరణ వంటి క్లిష్ట అంశాలన్నింటినీ సమర్థంగా పరిష్కరించి ప్రాజెక్టును పట్టాలెక్కించిన ఘనత ఆయనకే దక్కుతుందని మంత్రి తెలిపారు.జగన్ పాలనలో ఈ కీలక ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఫైళ్లలోనే మగ్గేలా చేసి ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అభివృద్ధి అంటే ఫ్లెక్సీలు, ప్రకటనలు కాదనా అభివృద్ధి అంటే నిర్ణయాలు, కార్యాచరణ, ఫలితాలు అని చంద్రబాబు పాలన మరోసారి నిరూపిస్తోందని ఆయన అన్నారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ గుర్తింపు, పరిశ్రమలు, ఐటీ, పర్యాటక రంగాల్లో భారీ పెట్టుబడులు రావటం ద్వారా వేలాది యువతకు ఉపాధి అవకాశాలు విశాఖపట్నం పరిసర ప్రాంతాల ఆర్థిక విప్లవం,ఇవన్నీ సాధ్యమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, విజన్ వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. నాలుగేళ్లు అభివృద్ధిని అడ్డగించినవారు ఇప్పుడు విమర్శలు చేసే నైతిక హక్కు కోల్పోయారని, పని చేసే నాయకుడు ఎవరో.. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నారో ప్రజలు స్పష్టంగా చూస్తున్నారని మంత్రి సుభాష్ ఘాటుగా వ్యాఖ్యానించారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గేట్వేగా నిలుస్తుందని, ఇది పూర్తిగా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ విజయమని మంత్రి తేల్చిచెప్పారు. ఎర్ర బస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్పోర్ట్ ఎందుకంటూ జగన్ అప్పట్లో అన్న మాటలు వాస్తవం కాదా అని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన చేశారని మంత్రి దుయ్యబట్టారు. కూటమి పాలన 18 నెలల కాలంలో విమానయాన నుంచి ముఖ్యమైన క్లియరెన్స్ లు, సిఐఎస్ఎఫ్ భద్రత దళాల నియామకం, కస్టమ్స్, ఇమిగ్రేషన్ చెక్ పోస్ట్ (ఐ సి పి) వంటి అనుమతులు వచ్చాయన్నారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వంలోనే భోగాపురం విమానాశ్రయం తీసుకొచ్చామని దుష్ప్రచారం చేయడం నీతిమాలిన చర్య అని మంత్రి సుభాష్ ఘాటుగా విమర్శించారు.

## ఫిబ్రవరి 16,17,18 న కాకినాడలో సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలు..

**- 18 నెలల కూటమి పరిపాలనలో 18 గంటలు మాత్రమే కాకినాడ జిల్లాలో ఉన్న మంత్రి పవన్ కళ్యాణ్...**

**- కాకినాడ మున్సిపల్ కమిషనర్లుగా ఐఏఎస్ లు పనికిరారా..?**

**- ఓఎన్జిసి నిర్లక్ష్యం వల్లే బ్లో అవుట్ ప్రమాదాలు....**

**- జనవరి 18న చలో ఖమ్మం ను జయప్రదం చేయండి....**




కాకినాడ, జనవరి 6 (నిజం ప్రతినిధి):సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు పిబ్రవరి 16 17 18 తేదీలలో కాకినాడ లో జరుగుతున్నాయని ఈ సమితి సమావేశాలకు చాలా ప్రాధాన్యత ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు మంగళవారం ఉదయం స్థానిక పొన్నమండ రామచంద్ర రావు భవన్ లో సీపీఐ పాత్రికేయుల సమావేశం లో మధు మాట్లాడారు ఆయన కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కాలంలో పిఠాపురం నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేవలం 18 గంటలు మాత్రమే గడపడం జరిగిందిని అన్నారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సామాన్య ప్రజలు కలవాలంటే ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొందిని పోలీస్ బందోబస్తు మధ్య పవన్ కళ్యాణ్ పర్యటన సాగుతుందిని అన్నారు కాకినాడ జిల్లా అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ ముద్ర కనిపించడం లేదని కాకినాడ రూరల్ పర్యాటక కేంద్రంగా తయారు చేస్తారని గత ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగిందిని కనీసం అక్కడ అభివృద్ధి కూడా చేయకపోవడం దురదృష్టకరంని మధు అన్నారు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కాకినాడ పోర్ట్ లో కార్మికుల ఉపాధి కోల్పోయారు. రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ ద షిప్ అన్న పవన్ కళ్యాణ్ మాటలతో కాకినాడ పోర్టుపై దొంగల పోర్ట్ గా ముద్ర పడింది. 30 సంవత్సరాల కిందట కాకినాడ పోర్టుపై నిషేధ విధించారు. తిరిగి ప్రభుత్వంలో ఎగుమతులు దిగుమతులు లేక ఉన్న పరిశ్రమలు మూతపడే పరిస్థితి నెలకొందిని పేర్కొన్నారు కాకినాడ జిల్లాలో ఉన్న యువత ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని వేరే ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుకాకినాడ నగరం కీలకమైనదని అలాంటి నగరానికి ఐఏఎస్ అధికారిని నియమించకుండా ఎంపీ సాన సతీశ్ తన మాట వినేవిధంగా డమ్మీ అధికారులను నియమిస్తున్నారని ఆయన ఆరోపించారు పక్కన రాజమండ్రి కి ఐఏఎస్ వేసి కాకినాడ లో మాత్రం తప్పు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు సీపీఐ వందేళ్ళ పాటు దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల కోసం సీపీఐ చారిత్రక పోరాటాలు చేపట్టింది అని అన్నారు ఈ శత జయంతి ముగింపు సందర్భంగా జనవరి 18 న ఖమ్మం లో లక్షలాది మంది తో బహిరంగ సభ జరగనుందని మధు తెలిపారు ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని మధు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, సాక రామకృష్ణ, టీ అన్నవరం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా జాలల కోసం బి.ఆర్.ఎస్ పోరుబాట

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 06 (నిజం చెపుతాం)నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం చేపడతాం కాంగ్రెస్ పార్టీ ప్రకటనలను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మ రెడ్డి పత్రిక సమావేశంలో ఖండిస్తూ మాట్లాడారు.శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా 50టి.ఎం. సిల నీటితో రిజర్వాయర్లు నింపడమే .సి.ఆర్ లక్ష్యంగా సాగిందని స్పష్టం చేశారు.పాలమూరు ఎడారిగా మార్చి దివాళా తీయించడమే కాంగ్రెస్ పార్టీ పనిగా పెట్టుకుందని విమర్శించారు.ఈ కార్యక్రమములో ఎం.ఎల్.ఏ విజయుడు, ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం.రామ్ మోహన్ రెడ్డి, మర్రి. జనార్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,పట్నం.నరేందర్ రెడ్డి ,ఆల.వెంకటేశ్వర రెడ్డి, అంజన్న యాదవ్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మాజీ ఛైర్మెన్ గాయత్రి రవికుమార్, మాజీ జెడ్.పి.వైస్ చైర్మన్ వామన గౌడ్, మాజీ జెడ్.పి.టి.సి విశ్వేశ్వర్, చెన్నాకేశవ రెడ్డి, పలుస.రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# నిజం ఎఫెక్ట్.. లోడింగ్ అవుట్

- పుసుక్ పల్లి పార్ట్ 2 లోడింగ్ నిలిపివేత, లారీల బదిలీ.
- పలుగుల 8, పై చర్యలకు మర్చిపోయిన అధికారులు.
- ఉసుక్ పల్లి కు వచ్చిన 65 లారీలకు, పలుకులకు తరలింపు.
- పలుగుల పుసుపల్లి, రెండు క్వారీల్లో అక్రమ వసూళ్లు కానీ చర్యలు ఒక్కటిపైనే.
- మైనింగ్ శాఖ, పలుగులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం.






మహాదేవపూర్ జనవరి 6 (నిజం న్యూస్)

అక్రమ వసూళ్లపై నిజం న్యూస్ వరుస కథనాలకు, భూగర్భ జల వనరుల శాఖ స్పందించింది. దర్జాగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్న పుసుపల్లి పార్ట్ 2, పలుకుల 8 , లోడింగ్ చార్జీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతుందని సాక్షలతో, తెరపైకి తీసుకురావడంతో, భూగర్భ శాఖ మరియు మైనింగ్ శాఖ దృష్టి సాధించి, పుసుపల్లి పార్ట్ 2 ఇసుక క్వారీ లోడింగ్ ను నిలిపివేయడం జరిగింది. మంగళవారం ఇసుక లోడింగ్ కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకున్న లారీలకు, మరో ఇసుక క్వారీకి బదిలీ చేశారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం హర్షనీయమైనప్పటికీ. పలుగుల ఎనిమిది లో కూడా అక్రమ వసూళ్లకు, రారాజుగా కొనసాగుతున్నప్పటికీ ఒకే క్వారీ పై చర్యలు తీసుకోవడం మరో క్వారీ చర్యలు తీసుకోకుండా ఉండడం వెనుక, ఉన్న రహస్యం అర్థం కాని పరిస్థితి.



లోడింగ్‌లో రాజు... వసూళ్లలో రారాజు

- పూసుకుపల్లి పార్ట్ 2, 1600 వసూళ్లలో మెరుపు.
- లారీకి బల్క్ రేటు, 1500 నుండి 1600 వరకు, వసూళ్లు.
- 27 రోజుల్లో 2259 లారీలు లోడింగ్, ఒకే రోజు 149.

Nijam Cheputham Daily Newspaper 05-01-2026 - Telangana&AP Edition

## నిజం ఎఫెక్ట్ ,లోడింగ్ అవుట్...

మండలంలోని పలుకుల 8 మరియు పుసుపుపల్లి పార్ట్ 2 ఇసుక క్వారీలో, లోడింగ్ పెరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాయని, భూగర్భ జల శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాలను సైతం పక్కకు పెట్టి వసూళ్లను కొనసాగిస్తున్నారని, నిజం న్యూస్ శనివారం నుండి మంగళవారం నాటికి వరుస కథనాలను, ప్రచురించడం జరిగింది. స్పందించిన భూగర్భ జల వనరుల శాఖ, ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇసుక క్వారీల పై చర్యలు తీసుకొనుటకు, ఆదేశించడం తో టీజీఎండిసి అధికారులు, పుసుక్ పల్లి పార్ట్ 2 లోడింగ్ అవుట్ చేసి, మంగళవారం రోజు వచ్చిన లారీలకు మరో ఇసుక క్వారీకి తరలించడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.

## పుసుక్ పల్లి పార్ట్ 2 లోడింగ్ నిలిపివేత, లారీల బదిలీ...

ఉన్నత అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా, లోడింగ్ పేరుతో, ప్రతి లారీకి 1600 రూపాయల చొప్పున అదనపు వసూళ్లు చేసి పెద్ద మొత్తంలో, సొమ్ము చేసుకుంటున్న పుసుపుపల్లి పార్ట్ 2, ఇసుక క్వారీపై భూగర్భ జల వనరుల శాఖ కొరడా కురిపించింది, అక్రమ వసూళ్లకు పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, టీజీఎండిసి శాఖ అధికారులకు మందలించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, జారీ చేయడంతో, అధికారులు పుసుక్ పల్లి పార్ట్ 2, ఇసుక క్వారీలో లోడింగ్ నిలిపివేసి, లోడింగ్ కొరకు బుక్ అయినటువంటి సుమారు 65 నుండి 70 లారీలకు, మరో ఇసుక క్వారీకు లారీల లోడింగ్ కొరకు తరలించడం జరిగినట్లు తెలుస్తుంది. అక్రమ వసూళ్లకు తెరలేపిన పుసుక్ పల్లి పార్ట్ 2 ఇసుక క్వారీ, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలను లెక్కచేయకుండా దర్జాగా వసూలు కొనసాగించడం, బహిర్గతం కావడం, ప్రస్తుతం లోడింగ్ నిలిపివేత కొరకు ఆదేశం, కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దు, తోపాటు, మైనింగ్ శాఖ వాల్టా చట్టం తో పాటు, టీజీఎండిసి సాండ్ పాలసీ ఆక్ట్ లోని చట్టాలకు అనుగుణంగా మరేమైన చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

## పలుగుల పుసుపల్లి, రెండు క్వారీల్లో అక్రమ వసూళ్లు కానీ చర్యలు ఒక్కటిపైనే..

మండలంలో ప్రస్తుతం అక్రమ వసూళ్లలో పలుగుల 8 పూసకుపల్లి పార్ట్ 2, రెండు ఇసుక క్వారీలు లోడింగ్ పేరుతో అక్రమంగా వసూలు చేయడం, ఉన్నత అధికారులు ఆదేశాలను లెక్కచేయకుండా, దర్జాగా వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్న క్రమంలో, భూగర్భ జల వనరుల శాఖ, టీజీఎండిసి అధికారులకు మందలించి తక్షణ చర్యలకు ఆదేశించడం, కానీ ఇక్కడ కూడా టీజీఎండిసి అధికారులు, కేవలం పుసుక్ పల్లి పార్ట్ 2, ఇసుక క్వారీపై నిలిపివేస్తూ చర్యలు తీసుకోవడం జరిగింది. కానీ పలుకుల 8, పై ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం, ఈ క్వారీ గత మూడు నెలలుగా అక్రమ వసూళ్లల్లో, అన్ని ఇసుక క్వారీల కన్నా, రెట్టింపు వసూళ్లు చేస్తున్నప్పటికీ, టీజీఎండిసి మాత్రం పలుకుల 8పై చర్యలు తీసుకపోకపోవడం, కాంట్రాక్టర్ గతం నుండి ఈ ప్రాంతంలో ఇసుక క్వారీలు నిర్వహణ చేపట్టడం, టీజీఎండిసి శాఖకు, ఈ క్వారీపై గతం నుండి చర్యలకు బదులు, జాలి చూపెట్టడం కొనసాగుతూనే ఉంది, నేడు రెండు క్వారీల్లో అక్రమ వసూళ్లు దర్జాగా కొనసాగుతున్న క్రమంలో ఒకే క్వారీపై చర్యలు తీసుకోవడం, ఉన్నత అధికారుల ఆదేశాలను కూడా పీజీఎండిసి అధికారులు పక్కదారి పట్టించాలని స్పష్టంగా కనబడుతుంది.

## మైనింగ్ శాఖ, పలుగులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం...

అక్రమ వసూళ్లపై మైనింగ్ శాఖ చర్యలకు బేశ్ అంటున్న క్రమంలో, టీజీఎండిసి అధికారులు మాత్రం పలుకుల 8 , పుసుపల్లి పార్ట్ 2, రెండు క్వారీల్లో అక్రమ వసూళ్లపై, చర్యలకు ఆదేశించిన క్రమంలో, అధికారులు మాత్రం పలుకుల 8, ఇసుక క్వారీపై చర్యలు తీసుకోకుండా వదిలేయడం, భూగర్భ జల వనరుల శాఖ ఉన్నత అధికారి ఆదేశాలను పక్కదారి పట్టించినట్లు స్పష్టంగా కనబడుతుంది. మైనింగ్ శాఖ ఉన్నత అధికారి తక్షణమే పలుకుల 8పై కూడా, చర్యలు తీసుకునేలా టి జి ఎం డి సి అధికారులకు ఆదేశించాలని, అలాగే అక్రమ వసూళ్లకు సహకరిస్తున్న అధికారులపై తక్షణ చర్యలు, అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్న పుసుపల్లి పార్ట్ 2 తో పాటు పలుకుల 8, ఇసుక క్వారీల కాంట్రాక్ట్ రద్దు చేసి, రెండు క్వారీలకు, టెండర్లు పిలిచి కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించి ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా, చేపట్టాల్సిన అవసరం ఉందని అంటున్నారు, లారీ డ్రైవర్లు అలాగే మండల ప్రజలు, మండలంలో నిర్వహించబడే ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్లపై, మైనింగ్ గ్రౌండ్ వాటర్ రీసర్చ్ ఉన్నత అధికారి, దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు మండల ప్రజలు.



రూటు మార్చిన వసూళ్ల కింగ్, 15 వందలు వసూళ్లు

Nijam Cheputham Daily Newspaper 06-01-2026 - Telangana&AP Edition
https://www.nijamnews.in/clip/146529



కలెక్షన్ కింగ్‌లుగా రెండు క్వారీలు..

# మిషన్ మధుమేహ దృష్టి...

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 06 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వైద్యశాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మధుమేహ ఃదృష్టిః కార్యక్రమంలో భాగంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు నిర్వహిస్తున్న రెటినోపతి స్క్రీనింగ్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న 19 వేల మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఈ కార్యక్రమంలో స్క్రీనింగ్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా దృష్టిలోపం కలిగి ఉన్న అనుమానితులకి ట్రీట్మెంట్ ఇవ్వాలని సూచించారు. ఏప్రిల్ చివరినాటికి ప్రతి ఒక్క డయాబెటిస్ ఉన్న వ్యక్తికి రెటినోపతి స్క్రీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో డోర్ టు డోర్ క్షయ వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత ఎక్కువమందికి టీబి స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ప్రతిరోజు 100 మందికి టీబీ ఎక్స్రే పరీక్షలు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటికే నిర్ధారణ అయిన 584 మంది క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు కూడా ఎక్స్రే నిర్వహించాలని తెలియజేశారు. ఇక జిల్లాలో గర్భిణీల రిజిస్ట్రేషన్ల (ఏ ఎన్ సీ ) సంఖ్య కొన్ని మండలాల్లో తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయని, ఆయా మండలాల్లో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి పై ఆశాలు, ఏఎన్ఎం లతో సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. దాంతోపాటుగా పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్యను పెంచడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం పెంచాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు రాబోయే నెలలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీల డేటాను తీసుకుని ముందుగానే వారితో సంప్రదింపులు చేయాలని, తద్వారా వారు పిహెచ్సి కి వచ్చి డెలివరీ చేయించుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో సి సెక్షన్ డెలివరీ రేట్ ఎక్కువగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులపై అధికారులు నిఘా ఉంచాలని సూచించారు. ఆయా ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను కూడా సి సెక్షన్ చేస్తున్నట్లు తేలితే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో నవజాత శిశువులకు సకాలంలో అన్ని రకాల టీకాలను అందజేయాలని వైద్యాధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.




# మైనర్లు వాహనాలు నడపరాదు








### - వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆదేశాల మేరకు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 06 (నిజం చెపుతాం)మంగళవారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ హరిజనవాడ హైస్కూల్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ భద్రత వారోత్సవాలలో మరియు నేషనల్ యూత్ డే వారోత్సవాలలో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథరిటీ, పారా లీగల్ వాలంటరీ బంకల రవీందర్,శివ ప్రసాద్ మాట్లాడుతూ మెయినర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానుల పై కేసులు నమోదు అవుతాయి అని తెలియజేశారు. బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు గాంధీనగర్ హై స్కూల్ విద్యార్థులకు మరియు సిబ్బంది కి మోటార్ వెహికల్ యాక్ట్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా హరిజనవాడ హై స్కూల్ నుండి జమ్మి చెట్టు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, పారాలిగల్ వాలంటరి బంకల రవీందర్, శివప్రసాద్ ట్రాఫిక్ ఎస్సై సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



### - జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 06 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో పోలీస్ మౌలిక వసతుల బలోపేతానికి కీలక అడుగు వేస్తూ, మంగళవారం రోజు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఐపీఎస్. అమరచింత పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణం కొరకు పోలీస్ స్టేషన్‌కు అనువైన, విస్తారమైన ప్రభుత్వ భూమిని గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.అమరచింత పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కోసం సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని, సంబంధిత ఎమ్మార్వో ద్వారా వెంటనే సర్వే నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.స్థల విస్తీర్ణం, రహదారి అనుసంధానం, ప్రజలకు సులభంగా చేరుకునే విధానం, భవిష్యత్తులో భవన విస్తరణకు అవకాశం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని సర్వే నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నూతన పోలీస్ స్టేషన్ భవనం ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించచేందుకు వీలుగా. కార్యాలయ విభాగాలు, వాహనాల పార్కింగ్, సిబ్బంది వసతులు, భద్రతా ఏర్పాట్లు అన్నీ ఒకే ప్రాంగణంలో సక్రమంగా నిర్మాణం చేపట్టేందుకు వీలుగా స్థల సేకరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంటే కేవలం ఇటుకలు, సిమెంట్ కాదూ అది ప్రజల నమ్మకానికి ప్రతీక. అందుకే భవిష్యత్తు అవసరాలను ముందే అంచనా వేసి, విస్తారమైన ప్రభుత్వ స్థలంలో నాణ్యమైన నిర్మాణం చేపట్టి ప్రజల భద్రతకు బలమైన మౌలిక వసతులే పునాది వేయాలని. ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

